www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Karimnagar, Hyderabad, Rangareddy Circulated to: Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

కరీంనగర్ | సంపుటి 03 | సంచిక: 284 | బుధవారం | 10 జూన్, 2026

ప్రజానావ ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 9014966169



## రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ
- అఫిడవిట్లో కేసు వివరాలు వెల్లడించలేదన్న ఈసీ
- బీజేపీ అభ్యంతరాల అనంతరం స్క్రూటినీలో నామినేషన్ రద్దు
- రాజకీయ కక్షసాధింపేనని కాంగ్రెస్ ఆరోపణ

06



## చల్లారిన ఇజ్రాయెల్–ఇరాన్ ఉద్రిక్తత

- నెతన్యాహుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్
- ఇరాన్ నుంచి దాడులు ఆగుతాయనే హామీ కోరిన ఇజ్రాయెల్ ప్రధాని
- తాత్కాలిక విరమణతో ఉపశమనం

06

## హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తత

06

- భారతీయులున్న చమురు నౌకపై అమెరికా దాడి
- ఇరాన్ వైపు ప్రయాణిస్తున్న ట్యాంకర్‌ను అడ్డుకున్న యూఎస్ నౌకాదళం
- 24 మంది భారతీయ నావికులను రక్షించిన ఒమన్ అధికారులు



హైదరాబాద్‌లో మంగళవారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. నగరంలోని పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, టోలీచౌకి, ఫిలింనగర్, అమీర్‌పేట్, ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోతట్టు కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లలో నీరు చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. – ప్రజానావ, హైదరాబాద్



## రేవంత్ బెదిరింపులకు భయపడను

- అవసరమైతే రాజీనామాకైనా సిద్ధమే
- ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం
- ప్రాజెక్టులు అడ్డుకున్నానని నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తానని సవాల్
- హామీల అమలులో వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే విమర్శలంటూ మండిపాటు

06

**2034 వరకు**

# ప్రజా ప్రభుత్వమే

### మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- లబ్ధిదారుల నుంచి ఆస్తుల యజమానులు, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం సీఎం రేవంత్రెడ్డి వెల్లడి
- మహిళా సంఘాలకు రవాణా, సౌర విద్యుత్, వ్యవసాయం, వాణిజ్య రంగాల్లో విస్తృత అవకాశాలు
- రూ.199 కోట్లతో మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రజానావ, హైదరాబాద్:

మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళలను సంక్షేమ పథకాల లబ్ధిదారుల స్థాయి నుంచి ఆస్తుల యజమానులు, వ్యాపారవేత్తలు, సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు. మహిళల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం మరింత బలపడుతుందని, 2034 వరకు ప్రజా ప్రభుత్వమే అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రూ.199.08 కోట్ల పెట్టుబడితో మహిళా సంఘాలు కొనుగోలు చేసిన 553 ఆర్టీసీ బస్సులను మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ బస్సులు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి బస్సుపై నెలకు రూ.69,468 అద్దె రూపంలో ఆదాయం లభిస్తుండగా, 553 బస్సుల ద్వారా నెలకు సుమారు రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సంఘాలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా అద్దె మహిళా సంఘాల ఖాతాల్లో జమైందని తెలిపారు. ఈ బస్సులు కేవలం రవాణా వాహనాలు మాత్రమే కాకుండా మహిళల యాజమాన్య హక్కులు, ఆర్థిక స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసానికి ప్రతీకలని పేర్కొన్నారు.

**విస్తృత అవకాశాలు**

మహిళా సంఘాలకు రవాణా, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, మార్కెటింగ్, సేవారంగం, వాణిజ్యం, పునరుత్పాదక ఇంధన రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. మహిళా సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ తరువాయి 2లో



## బాసరలో విషాదం

- గోదావరిలో స్నానానికి వెళ్లి నీట మునిగి మృతి చెందిన ముగ్గురు అన్నదమ్ములు
- మృతులు హైదరాబాద్ వాసులుగా గుర్తింపు

**ప్రజానావ, నిర్మల్:** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని బాసరకు వచ్చిన ముగ్గురు అన్నదమ్ములను గోదావరి నది ప్రవాహం కబళించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు నదిలో మునిగి మృతి చెందిన విషాద ఘటన నిర్మల్ జిల్లా బాసరలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోగా, స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్లోని కాచిగూడ చేపల బజార్ ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్కుమార్ (31) తమ కుటుంబ సభ్యులతో కలిసి బాసరకు వచ్చారు. అనంతరం ట్రిపుల్‌ఐటీ ఇంటెక్ వాల్ సమీపంలోని గోదావరి నదిలో స్నానానికి దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ లోతైన ప్రాంతంలోకి వెళ్లిన ముగ్గురు అన్నదమ్ములు ప్రవాహంలో చిక్కుకుని గల్లంతయ్యారు. వారు కనిపించకపోవడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు విస్తృతంగా గాలించినప్పటికీ తొలుత ఎలాంటి ఆచూకీ లభించలేదు. అనంతరం స్థానిక గజ ఈతగాళ్ల సహకారంతో గాలింపును మరింత ముమ్మరం చేయగా, తరువాయి 2లో

# మమతా నివాసంలో సీఐడీ తనిఖీలు

### ఎమ్మెల్యేల నకిలీ సంతకాల ఆరోపణలపై దర్యాప్తు ముమ్మరం

- కోల్‌కతాలో టీఎంసీ కేంద్ర కార్యాలయం, అభిషేక్ బెనర్జీ నివాసంలో సోదాలు
- పార్టీ అంతర్గత సంక్షోభం మధ్య తాజా పరిణామాలతో రాజకీయ కలకలం




**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మరోసారి సంచలన పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) శాసనసభ్యుల సంతకాల ఫోర్జరీ ఆరోపణలపై జరుగుతున్న దర్యాప్తులో భాగంగా సీఐడీ అధికారులు మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయం, పార్టీ అగ్రనేతల నివాసాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ చర్య రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రతిపక్ష నాయకుడి (ఎల్‌ఓపీ) ఎంపికకు సంబంధించిన ప్రక్రియలో సమర్పించిన పత్రాల్లో కొందరు ఎమ్మెల్యేల సంతకాలు నకిలీవని వచ్చిన ఆరోపణలపై సీఐడీ విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కోల్‌కతాలోని 30బీ హరీష్ ఛటర్జీ స్ట్రీట్‌లో ఉన్న టీఎంసీ కేంద్ర కార్యాలయంతో పాటు పార్టీ నేతల నివాసాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. స్థానిక పోలీసుల భద్రత మధ్య పలువురు సీఐడీ అధికారులు దర్యాప్తు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత పత్రాలు, రికార్డులు, ఇతర ఆధారాలను పరిశీలించినట్లు సమాచారం. ఎమ్మెల్యేల సంతకాల సేకరణకు తరువాయి 2లో

## విపక్ష ఐక్యతపై మమతా, సోనియా మంతనాలు

- న్యూఢిల్లీలో సోనియా గాంధీతో తృణమూల్ అధినేత్రి ప్రత్యేక భేటీ
- బీజేపీని ఎదుర్కొనేందుకు విపక్షాల మధ్య సమన్వయం అవసరమని అభిప్రాయం
- ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటానికి కార్యాచరణపై చర్చ

06




## కాంగోను వణికిస్తున్న ఎబోలా

- వంద దాటిన మరణాల సంఖ్య
- తూర్పు కాంగోలో వేగంగా వ్యాపిస్తున్న ప్రమాదకర వైరస్
- ఆరోగ్య సిబ్బందిపై దాడులు, అంతర్గత ఘర్షణలతో సహాయక చర్యలకు ఆటంకం
- బుండిబుగ్యో రకానికి వ్యాక్సిన్ లేకపోవడంతో పెరుగుతున్న ఆందోళన

**బునియా:** ఆఫ్రికా దేశమైన కాంగోలో ఎబోలా వైరస్ మరోసారి తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ముఖ్యంగా దేశ తూర్పు ప్రాంతాల్లో వ్యాధి వేగంగా వ్యాపిస్తుండటంతో ఆరోగ్య వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. వైరస్ ఉద్ధృతి అధికారికంగా ప్రకటించిన కొద్దికాలంలోనే మరణాల సంఖ్య వంద దాటడం పరిస్థితి తీవ్రతను ప్రతిబింబిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో ఎబోలా కేసులు నమోదయ్యాయి. పలువురు ప్రాణాలు కోల్పోగా, కొంతమంది మాత్రమే పూర్తిగా కోలుకున్నారు. ఇంకా వందలాది మంది అనుమానితులను ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. వ్యాధి ప్రభావం తరువాయి 2లో

## పీవోకేలో ఉద్రిక్తత



- లాంగ్‌మార్చ్‌కు ముందు రక్తపాతం
- నిరసనకారులు–భద్రతా బలగాల ఘర్షణల్లో భారీ ప్రాణనష్టం
- ముజఫరాబాద్ వైపు మార్చ్‌ను అడ్డుకునేందుకు పాక్ యంత్రాంగం కట్టుదిట్టం
- అణచివేతపై అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆందోళనలు

06

## పెండింగ్ పారిశ్రామిక సబ్సిడీల విడుదలకు ప్రభుత్వం కట్టుబాటు

- 2017 నుంచి బకాయి ఉన్న ప్రోత్సాహకాలను దశలవారీగా చెల్లిస్తాం
- పారిశ్రామికవేత్తలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములు : శ్రీధర్‌బాబు
- ఎఫ్‌టీసీసీఐ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి హామీ



**ప్రజానావ, హైదరాబాద్:** రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను దశలవారీగా విడుదల చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, పెట్టుబడిదారులను కేవలం వ్యాపారవేత్తలుగానే కాకుండా తెలంగాణ పురోగతికి భాగస్వాములుగా చూస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎఫ్‌టీసీసీఐ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్–2026' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి, అవార్డు గ్రహీతలను అభినందించారు.

### రాష్ట్రవ్యాప్తంగా పారిశ్రామిక విస్తరణ

పారిశ్రామికాభివృద్ధిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. జిల్లాల స్థాయిలో పెట్టుబడులు పెరగడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పారిశ్రామికవేత్తల నుంచి వచ్చే సూచనలు, సలహాలను ప్రభుత్వం స్వాగతిస్తుందని, కొత్త ఆవిష్కరణలు, సాంకేతికతలతో ముందుకు వచ్చే సంస్థలకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు.

### నాలెడ్జ్ ఎకానమీపై దృష్టి

భవిష్యత్ పారిశ్రామిక అభివృద్ధి భూమి, పెట్టుబడులకే పరిమితం కాకుండా మేధో సంపత్తి, సాంకేతిక నైపుణ్యాలు, నాలెడ్జ్ ఎకానమీ ఆధారంగా సాగుతుందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, తయారీ రంగాలు, డీప్‌టెక్ వంటి విభాగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమ 4.0 సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆటోమేషన్, కృత్రిమ మేధ, అధునాతన సాంకేతిక రంగాల్లో సమగ్ర పారిశ్రామిక వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు.

### నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

యువతను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ దేశంలోనే ప్రత్యేక ఎంఎస్ఎంఈ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. పరిశ్రమల అభివృద్ధిలో విశిష్ట కృషి చేసిన సంస్థలు, పారిశ్రామికవేత్తలకు ఎక్స్‌లెన్స్ అవార్డులు ప్రదానం చేశారు.

# నీటిపారుదల వనరులతో భారీ సౌర విద్యుత్ ఉత్పత్తి

- జలాశయాలు, కాలువలు, ఖాళీ భూముల్లో సోలార్ ప్రాజెక్టులపై దృష్టి
- విద్యుత్ వ్యయభారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 6 నుంచి 7 వేల మెగావాట్ల సామర్థ్యంపై అధికారులు అంచనా



**ప్రజానావ, హైదరాబాద్:** రాష్ట్రంలోని నీటిపారుదల వనరులను వినియోగించి భారీ స్థాయిలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ వేగవంతం చేసింది. జలాశయాలు, కాలువలు, ఇరిగేషన్ శాఖ ఆధీనంలోని ఖాళీ భూములను సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా అభివృద్ధి చేసి, శాఖ విద్యుత్ అవసరాలను స్వయంగా తీర్చుకునే దిశగా చర్యలు చేపడుతోంది. జలసౌధలో మంగళవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇరిగేషన్ శాఖ విద్యుత్ వినియోగదారుగా మాత్రమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తిదారుగా కూడా ఎదగాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల వద్ద సౌర విద్యుత్ ఉత్పత్తి అవకాశాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

### 16 జలాశయాల వద్ద సాధ్యాసాధ్యాల పరిశీలన

అధికారులు సమర్పించిన నివేదికల ప్రకారం రాష్ట్రంలోని 16 ప్రధాన జలాశయాల వద్ద సౌర విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తయ్యాయి. జలాశయాలు, నీటిపారుదల భూముల్లో కేవలం 10 శాతం విస్తీర్ణాన్ని మాత్రమే వినియోగించినా 6,000 నుంచి 7,000 మెగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నట్లు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదిక రూపొందించి తదుపరి చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అవసరమైతే నిపుణ సంస్థల సహకారం కూడా తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### ఫ్లోటింగ్ సోలార్‌కు ప్రాధాన్యం

మంజీరా, సింగూరు వంటి జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. జలాశయాల నీటి ఉపరితలంపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తితో పాటు నీటి ఆవిరీకరణను కూడా తగ్గించే అవకాశం ఉందని అధికారులు వివరించారు.

### కాలువలపై సోలార్ ప్రాజెక్టుల ప్రతిపాదన

కాలువలపై సౌర విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి బిల్డ్–ఓన్–ఆపరేట్ – ట్రాన్స్‌ఫర్ (బీఓఓటీ) విధానంలో రూపొందించిన నమూనా ప్రాజెక్టును సమావేశంలో అధికారులు వివరించారు. జాగోరా–చందోరా మధ్య 15 కిలోమీటర్ల కాలువపై ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు ద్వారా 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 340 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని, అందులో భాగాన్ని ప్రాజెక్టు అవసరాలకు వినియోగించి మిగిలిన విద్యుత్ విక్రయం ద్వారా ఆదాయం పొందవచ్చని వివరించారు. విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గడంతో పాటు దీర్ఘకాలంలో కోట్ల రూపాయల మేర ఆదా సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

### విద్యుత్ ఖర్చులకు చెక్

సౌర విద్యుత్ ప్రాజెక్టుల అమలుతో ఎత్తిపోతల పథకాల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు అదనపు ఆదాయ వనరులు కూడా ఏర్పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర నీటిపారుదల రంగాన్ని పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి ఆదర్శంగా నిలిపేలా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు.

## అందెశ్రీ స్ఫూర్తిని తరతరాలకు చేరవేసే స్మృతి వనం

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన గీతాలతో ప్రజల్లో నింపిన ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీ జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక స్మారక ప్రాజెక్టును చేపడుతోంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న 'అందెశ్రీ స్మృతి వనం'ను తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా తీర్చిదిద్దనున్నట్లు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన మంత్రి, తెలంగాణ ఉద్యమ చరిత్రలో అందెశ్రీ చేసిన సేవలు విశిష్టమైనవని పేర్కొన్నారు. ఆయన రచనలు, గీతాలు తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాయని గుర్తుచేశారు. ఆ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ప్రత్యేక స్మారక వనాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించిందన్నారు.

### ఉద్యమ చరిత్రకు జీవంత సాక్ష్యంగా...

ఘట్‌కేసర్ సమీపంలో కేటాయించిన ప్రభుత్వ భూమిలో అభివృద్ధి చేయనున్న ఈ స్మృతి వనం కేవలం ఒక పార్కుగా కాకుండా తెలంగాణ ఉద్యమ చరిత్రను, అందెశ్రీ సాహిత్య వారసత్వాన్ని ప్రతిబింబించే స్మారక క్షేత్రంగా నిలవనుంది. ఆయన జీవితం, ఉద్యమంలో పోషించిన పాత్ర, సాహిత్య ప్రస్థానాన్ని భావితరాలకు పరిచయం చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి, సాంస్కృతిక విలువలను యువతకు చేరవేసే కేంద్రంగా ఈ ప్రాంగణం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### ప్రత్యేక ఆకర్షణగా సాహిత్య, సాంస్కృతిక వేదికలు

అధికారుల వివరాల ప్రకారం, స్మృతి వనంలో అందెశ్రీ విగ్రహం, ఆయన జీవిత విశేషాలను ప్రతిబింబించే శిలాఫలకాలు, తెలంగాణ ఉద్యమ గీతాల గ్యాలరీ, సాహిత్య కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక వేదిక, పచ్చదనంతో కూడిన ఉద్యాన వనం, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా యంత్రాంగం వెల్లడించింది. టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం నిర్మాణ పనులను ప్రారంభించి, పూర్తయిన తర్వాత నిర్వహణ బాధ్యతలను సంబంధిత సంస్థలకు అప్పగించేలా చర్యలు తీసుకోనున్నారు.

## సైబర్ భద్రతా సంస్థ ఎక్స్ ఖాతా హ్యాక్



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ భద్రత పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీబీ) అధికారిక ఎక్స్ (మాజీ ట్విట్టర్) ఖాతా హ్యాకింగ్‌కు గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మే 22న జరిగిన ఈ సైబర్ దాడిని సంబంధిత అధికారులు వెంటనే గుర్తించకపోవడం చర్చనీయాంశంగా మారింది. సమాచారం ప్రకారం, ఖాతా భద్రతలో జరిగిన అంతరాయాన్ని దాదాపు 20 రోజుల తర్వాత గుర్తించిన అధికారులు వెంటనే పునరుద్ధరణ చర్యలు ప్రారంభించారు. ఖాతాపై అనధికార ప్రవేశం ఎలా జరిగిందన్న దానిపై సాంకేతిక పరిశీలన కొనసాగుతోంది.

### భద్రతా వ్యవస్థలపై ప్రశ్నలు

సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ఆన్‌లైన్ మోసాలను అరికట్టడం, డిజిటల్ ముప్పులను గుర్తించి చర్యలు చేపట్టడం వంటి బాధ్యతలు నిర్వహించే సంస్థకే ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం విశేషంగా మారింది. సైబర్ భద్రతలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన సంస్థ అధికారిక సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్‌కు గురికావడంతో భద్రతా వ్యవస్థల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీఎస్‌సీబీ గతంలో అనేక సైబర్ నేరాలను ఛేదించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఆధునిక సాంకేతికతతో దర్యాప్తులు నిర్వహించే సంస్థగా పేరు తెచ్చుకున్న నేపథ్యంలో ఈ ఘటన ప్రాధాన్యం సంతరించుకుంది.

### దర్యాప్తు కొనసాగుతోంది

హ్యాకింగ్ వెనుక ఉన్న కారణాలు, ఖాతాలోకి చొరబడేందుకు ఉపయోగించిన పద్ధతులు, హ్యాకర్లకు ఎంత మేరకు యాక్సెస్ లభించిందన్న అంశాలపై అధికారులు సాంకేతిక విచారణ చేపట్టినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అదనపు భద్రతా చర్యలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఘటనపై సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. సైబర్ భద్రతపై ప్రజలకు మార్గనిర్దేశం చేసే సంస్థల డిజిటల్ వేదికల భద్రత మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మమతా నివాసంలో సీఐడీ తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన వివరాలపై ఇప్పటి కే దర్యాప్తు సంస్థ నోటీసులు జారీ చేసినట్లు అధి కార వర్గాలు తెలిపాయి. ఇదిలాఉంటే దర్యాప్తులో భా గంగానే టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభి షేక్ బెనర్జీ ఇచ్చిన వివరణను పరిశీలించిన అనంతరం మరిన్ని వివరాలు సేకరించేందుకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ఒక బృందం పార్టీ కేంద్ర కార్యాలయంలో పరిశీలనలు చేపట్టగా, మరికొన్ని బృందాలు అభిషేక్ బెనర్జీ కార్యాలయం, నివాసంలోనూ తనిఖీలు నిర్వహించాయి. ఈ పరిణామం టీఎంసీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్ణయాలకు రావడం సరికాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంతకాల ఫోర్జరీ ఆరోపణలపై దర్యాప్తు కొన సాగుతోందని, అందుబాటులో ఉన్న అన్ని ఆధా రాలను పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని సీఐడీ వర్గాలు తెలిపాయి.

## జాతీయ కిక్‌బాక్సింగ్‌లో తెలంగాణ యువత సత్తా

- ఒడిశా వేదికగా 19 పతకాల పంట
- విజేతలను అభినందించిన క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ సోనిబాల దేవి



**ప్రజానావ, హైదరాబాద్:** ఒడిశాలో జరిగిన వాకో ఇండియా జూనియర్ నేషనల్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్–2026లో తెలంగాణ క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మొత్తం 19 పతకాలు సాధించిన తెలంగాణ జట్టు జాతీయ స్థాయిలో 8వ స్థానాన్ని దక్కించుకుంది. ఇందులో 6 స్వర్ణ, 3 రజత, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. మే 30 నుంచి జూన్ 3 వరకు ఒడిశాలోని కేటీ గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ జాతీయ పోటీల్లో తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 34 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో జరిగిన 58 ఈవెంట్లలో పోటీపడి రాష్ట్రానికి అత్యధిక పతకాలు సాధించారు. జూనియర్ నేషనల్ కిక్‌బాక్సింగ్ చరిత్రలో తెలంగాణకు ఈ స్థాయిలో పతకాల విజయాలు నమోదు కావడం ఇదే తొలిసారి కావడం విశేషం.

### స్వర్ణాలతో మెరిసిన తెలంగాణ అథ్లెట్లు

పోటీల్లో జశ్వన్ సదాబత్తుల రెండు స్వర్ణ పతకాలు సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ప్రభు దాస్ వానరాసి, వరుణ్ మల్లెల, జయవర్ధన్ పూసల, గురువీర్ సింగ్ బోని ఒక్కో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. రజత పతకాల విభాగంలో శ్రేష్ఠ రెడ్డి పాశం, పూజిత డప్పు విజయాలు సాధించగా, మహిత్ చౌదరి బలుసు ఒక రజతం, ఒక కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు.

### కాంస్యాలతోనూ మెరుగైన ప్రదర్శన

లోకేష్ చోడిబోయిన, పర్షి కార్తీక్, మాటెగం అక్షయ, ప్రియ హరి, గణేష్ పూసల, రాజశేఖర్ ఎర్నాల, రిజ్వాన్ ఫరూఖీ మహమ్మద్, వికాస్ కృష్ణన్ ఎం, జైపాల్ నడిమిదొడ్డి తదితరులు కాంస్య పతకాలు సాధించి తెలంగాణ ఖాతాలో విజయాలను జోడించారు.

### విజేతలకు ఘన అభినందనలు

హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాల దేవి విజేతలను అభినందించారు. క్రీడాకారులు సాధించిన పతకాలు, సర్టిఫికెట్లను పరిశీలించిన ఆమె, వారి కృషి, పట్టుదలను ప్రశంసించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ తెలంగాణకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడా అధికారులు పాల్గొని విజేతలను అభినందించారు. తెలంగాణ యువ క్రీడాకారుల ఈ విజయం రాష్ట్ర క్రీడారంగానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## 5 నుంచి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ

**ప్రజానావ, హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియ కూడా నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం బీఆర్‌కే భవన్‌లో ఎన్నికల నమోదు అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డి, ఓటర్ల జాబితా సవరణను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సవరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఈసీఐనెట్, బీఎల్‌ఓ యాప్ లపై అధికారులకు సమగ్ర శిక్షణ అందించారు. డిజిటల్ విధానాల ద్వారా ఓటర్ల నమోదు, ధృవీకరణ, సమాచార సేకరణ ప్రక్రియలను మరింత వేగవంతంగా, ఖచ్చితంగా నిర్వహించే అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఓటర్ల వివరాల సేకరణ, ఫారాల పరిశీలన, మ్యాపింగ్ ప్రక్రియలు, పెండింగ్ దరఖాస్తుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులు, సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలు అందించారు. సవరణ ప్రక్రియ అమలు సమయంలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సీఈఓ సూచించారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వాన్ని పెంచేందుకు పనిచేసే సిబ్బంది సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి ఎం. సత్యవాణి, ఉప ప్రధాన ఎన్నికల అధికారి ఏఎస్. చారి, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## 2034 వరకు ప్రజా ప్రభుత్వమే

(మొదటిపేజీ తరువాయి)

ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, వాణిజ్య కేంద్రాలు, పారిశ్రామిక రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచుతామని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని సంద ర్శించి మహిళా సంఘాల వ్యాపార ప్రణాళికలను స్వయంగా సమీక్షిస్తానని వెల్లడించారు. ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థలో మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పిస్తామని, మధ్యవర్తులు, దళారులకు తమ ప్రభుత్వంలో స్థానం ఉండదని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల వారి జీవితాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని సీఎం పేర్కొన్నారు. ఇప్పటివరకు 308 కోట్లకు పైగా మహిళా ప్రయాణాలు నమోదయ్యాయని, సుమారు రూ.10,696 కోట్ల ప్రయాణ వ్యయం ఆదా అయిందని వెల్లడించారు. ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంత బాలికల విద్యాభ్యాసానికి కూడా ఊతమి చ్చిందని, పాఠశాలల నుంచి మధ్యలో చదువు మానేసే వారి సంఖ్య తగ్గిందని తెలిపారు. మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయానికి 106 వాణిజ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తమ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ కీలక బాధ్యతలు అప్పగిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను 'అమ్మ ఆదర్శ పాఠశాల' కార్యక్రమం కింద మహిళా సంఘాలకు అప్పగించినట్లు వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ లోనూ మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని చెప్పారు.


### దేశానికే ఆదర్శం మహిళా శక్తి: సీతక్క

ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలకు ప్రభుత్వం రూ.61 వేల కోట్లకుపైగా బ్యాంకు రుణాలు అందించిందని తెలిపారు. సుమారు రూ.2 వేల కోట్ల సున్నా వడ్డీ భారం ప్రభుత్వమే భరించిందన్నారు. మహిళలను పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక రంగాల్లోకి తీసుకువె ళ్తున్నామని చెప్పారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు–భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా మార్చే చారిత్రాత్మకంగా ఈ పథకం నిలుస్తుందని పేర్కొన్నారు.

## కాంగోను వణికిస్తున్న ఎబోలా

(మొదటిపేజీ తరువాయి)

అత్యధికంగా ఇతూరి ప్రావిన్స్‌లో కనిపిస్తోంది. మొత్తం కేసుల్లో అత్యధిక శాతం ఈ ప్రాంతంలోనే నమోదైనట్లు అధికారులు తెలిపారు. అక్కడి నుం చి ఉత్తర కివు, దక్షిణ కివు ప్రాంతాలకు వ్యాధి వ్యాపించడమే కాకుండా, పొరుగు దేశమైన ఉగాండాలో కూడా కొన్ని కేసులు గుర్తించినట్లు సమాచారం. ఈసారి వ్యాప్తి చెందుతున్న ఎబోలా వైరస్ 'బుందిబుగ్యో' వేరియంట్‌కు చెందినదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. గతంలో కాంగోలో వ్యాప్తి చెందిన ఇతర ఎబోలా రకాలతో పోలిస్తే, దీనికి ప్రత్యేకంగా ఆమోదిత వ్యాక్సిన్ లేదా నిర్దిష్ట చికిత్స అందుబాటులో లేకపోవడం వైద్య నిపుణులను ఆందోళనకు గురిచేస్తోంది. వైరస్ నియంత్రణ కోసం వైద్య బృందాలు విస్తృతంగా కృషి చేస్తున్నప్పటికీ, పలు సవాళ్లు ఎదురవుతున్నాయి. ప్రజల్లో ఉన్న అపోహలు, ఆరోగ్య సిబ్బందిపై జరుగుతున్న దాడులు, తిరుగుబాటు గ్రూపుల కార్యకలాపాలు వ్యాధి నియంత్రణ చర్యలను ప్రభావితం చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల బాధితులను గుర్తించడం, వారికి చికిత్స అందించడం కష్టసాధ్యమవుతోంది. ఎబోలా వ్యాప్తిని అరికట్టేందుకు బునియా సహా పలు ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక ఆంక్షలు అమలు చేస్తున్నారు. ప్రజా రవాణా, సామూహిక సమావేశాలు, రద్దీ ప్రాంతాలపై నియంత్రణ చర్యలు చేపట్టడంతో స్థానిక ప్రజల దైనందిన జీవన విధానంపై ప్రభావం పడుతోంది. ఇదిలా ఉండగా, ప్రస్తుత పరిస్థితిని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిశితంగా పర్యవేక్షిస్తోంది. వైరస్ ప్రపంచవ్యా ప్తంగా విస్తరించే ప్రమాదం ప్రస్తుతం తక్కువగానే ఉందని సంస్థ స్పష్టం చేసింది. అయితే బాధితు లను త్వరగా గుర్తించి, సకాలంలో వైద్య సహా యం అందిస్తే మరణాల రేటును గణనీయంగా తగ్గించ వచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అంతర్గత భద్రతా సమస్యలు, వైద్య సదుపాయాల కొరత, ప్రజల్లో అవగాహన లోపం వంటి అంశాలు కొనసాగితే పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని ఆరోగ్య వర్గాలు హెచ్చరిస్తున్నాయి.



## బాసరలో విషాదం

(మొదటిపేజీ తరువాయి)

ముగ్గురు యువకుల మృతదేహాలను వెలికితీ శారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్న దమ్ములు మృతి చెందిన విషయం తెలిసి కుటుం బ సభ్యులు, బంధువులు బాసరకు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ముగ్గురు కుమారులను ఒకేసారి కోల్పోయిన కుటుంబ సభ్యుల రోదనలు అక్కడి వారిని కంటతడి పెట్టించాయి. విహారయాత్రకు వెళ్లిన వారు తిరిగి శవాలుగా రావడం స్థానికులను సైతం కలచివేసింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు బాసర సీఐ దీపక్ తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# రైతుల పేరుతో రాజకీయాలు

- బీజేపీ, బీఆర్ఎస్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు
- అప్పుల భారం మధ్యా సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామన్న ప్రభుత్వం
- రైతుల నుంచి చివరి ధాన్యపు గింజ వరకూ కొనుగోలు చేస్తామని హామీ

ప్రజానావ, జనగామ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. రైతుల సంక్షేమం, ధాన్యం కొనుగోళ్లు, విద్యుత్ రంగ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తున్న పురోగతిని చూసి ప్రతిపక్షాలు అసత్య ప్రచారానికి దిగుతున్నాయని ఆరోపించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని పల్లగుట్ట గ్రామంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిందని, భారీ అప్పుల భారం మిగిల్చినప్పటికీ ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా కొనసాగిస్తోందని చెప్పారు. ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయల అప్పులు, వడ్డీల చెల్లింపులు జరుగుతున్నప్పటికీ ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి కోతలు విధించలేదని భట్టి పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తోందని, విద్యుత్ పంపిణీ సంస్థలకు బకాయిలు లేకుండా చెల్లింపులు చేస్తూ నాణ్యమైన సేవలు అందిస్తోందన్నారు.

### కొనుగోళ్లపై ప్రతిపక్షాలకు సమాధానం

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో ముందుకు సాగుతోందని భట్టి తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను విస్తృతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం వాస్తవాలను పక్కనబెట్టి విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు.



మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుండటంతో ప్రతిపక్షా లు ఆందోళన చెందుతున్నాయని వ్యాఖ్యానిం చారు.

### విద్యుత్ రంగంలో భారీ పెట్టుబడులు

ఈ సందర్భంగా విద్యుత్ రంగంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను భట్టి వివరించారు. పలు మండలాల్లో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, విద్యుత్ సామర్థ్య పెంపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. విద్యుత్ మౌలిక వసతుల బలోపేతం, గ్రామీణ ప్రాంతాల్లో సేవల మెరుగుదల, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ రంగ బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వెనక్కి తగ్గం అన్నారు

## అప్పుల భారం మధ్యే సంక్షేమం, అభివృద్ధి

ప్రజానావ, యాదాద్రి భువనగిరి: గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంపై పడిన భారీ అప్పుల భారాన్ని మోస్తూనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. భువనగిరిలో నూతన టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం, పలు విద్యుత్ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత పాలనలో విద్యుత్ పంపిణీ సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టబడ్డాయని పేర్కొంటూ, ప్రస్తుతం రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఇందుకోసం ప్రతి ఏడాది భారీ మొత్తాన్ని ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరిన సందర్భాల్లో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయగలిగామని పేర్కొన్నారు.

### మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని భట్టి తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పెద్దఎత్తున రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని, రానున్న సంవత్సరాల్లో ఈ సహాయాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు రూపొందిస్తున్నామని, ప్రజా రవాణా రంగంలో కూడా వారి భాగస్వామ్యాన్ని పెంచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

### విద్యార్థులు, పేదల సంక్షేమంపై దృష్టి

గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా విడుదల చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆర్థిక సహాయం మరింత పారదర్శకంగా అందేలా ప్రత్యక్ష లబ్ధి పద్ధతులపై ప్రభుత్వం పరిశీలన జరుపుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ పెద్దఎత్తున గృహాల మంజూరు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి ప్రతి నియోజకవర్గంలో అదనపు ఇళ్ల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### త్వరలో 'ఇందిరమ్మ కుటుంబ బీమా'

రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో 'ఇందిరమ్మ కుటుంబ బీమా' పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ప్రమాదవశాత్తు కుటుంబ ప్రధానిని కోల్పోయిన సందర్భాల్లో ఆర్థిక సహాయం అందించేలా ఈ పథకం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. అనంతరం భువనగిరి, భూదాన్ పోచంపల్లి, వలిగొండ మండలాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు ప్రాజెక్టులను ప్రారంభించి, కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా రైతులు, గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.



## పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు ఊపిరి పోసే చర్యలు

- భూసేకరణ, పునరావాస పనుల కోసం రూ.637 కోట్ల ప్రతిపాదనలు
- నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి
- పెండింగ్ భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలన్న లక్ష్యం

ప్రజానావ, నాగర్‌కర్నూల్: పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణను ముమ్మరం చేసింది. ప్రాజెక్టు పరిధిలో భూసేకరణ, పునరావాస కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశిత గడువులో సాగునీటి లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇటీవల ప్రాజెక్టు పనుల పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించిన నేపథ్యంలో, ముంపు గ్రామాల పునరావాసం, నిర్వాసిత కుటుంబాలకు పరిహారం చెల్లింపులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు. ఈ క్రమంలో ఆర్అండ్ఆర్ రాష్ట్ర కమిషనర్ రవికుమార్ నాయుడు నాగర్‌కర్నూల్‌లో ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పునరావాస కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. వట్టెం రిజర్వాయర్ ప్రభావిత గ్రామాల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలను సందర్శించిన ఆయన, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి నిర్వాసితులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### రూ.637 కోట్ల నిధుల ప్రతిపాదనలు

ప్రాజెక్టు పరిధిలో మిగిలిన భూసేకరణ, పునరావాసం, పరిహార చెల్లింపులు, కాలనీల అభివృద్ధి తదితర కార్యక్రమాల కోసం ప్రభుత్వం వద్ద రూ.637.15 కోట్ల నిధుల ప్రతిపాదనలు సమర్పించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో పునరావాస కార్యక్రమాలు, గృహ నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన, నగదు ప్రయోజనాల కోసం అధిక భాగం కేటాయించగా, మిగిలిన భూసేకరణ పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు అవసరమని నివేదించారు.

### వట్టెం నిర్వాసితులపై ప్రత్యేక శ్రద్ధ

వట్టెం రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పునరావాస కాలనీల్లో రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థ, గృహ నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ఇప్పటికే నిధులు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఇంకా కొన్ని మౌలిక వసతుల అభివృద్ధి కోసం అదనపు నిధుల అవసరం ఉందని పేర్కొన్నారు.

### చివరి దశలో భూసేకరణ

ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూమిలో అత్యధిక భాగం ఇప్పటికే సేకరించగా, స్వల్ప స్థాయిలో మాత్రమే భూసేకరణ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రాజెక్టు నిర్మాణ పనులు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో పాటు పలు జిల్లాల్లో వ్యవసాయ రంగానికి గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిధుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన వెంటనే పునరావాసం, భూసేకరణ, నిర్మాణ కార్యక్రమాలు మరింత వేగవంతం కానున్నాయి.

# రాజకీయాల్లో శాశ్వతం ఏదీ లేదు

- మంత్రి పొంగులేటి
- ప్రజా మద్దతే అధికారానికి అసలైన బలం అని వ్యాఖ్య
- భూ వివాదాలపై కోర్టులే తుది వేదిక అని స్పష్టీకరణ
- సీఎం వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని ప్రతిపక్షాలపై విమర్శలు

ప్రజానావ, ఖమ్మం: రాజకీయాల్లో మార్పు సహజ ప్రక్రియ అని, ఏ పార్టీ లేదా ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటుందని భావించడం సరైంది కాదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాజకీయ పరిస్థితులు, భూ వివాదాలు, ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందించారు. దేశ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే చిన్న స్థాయిలో ప్రారంభమైన రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఉన్నాయని, అలాగే భారీ మెజారిటీలతో పాలించిన ప్రభుత్వాలు కూడా కాలక్రమేణా ప్రజల మద్దతు కోల్పోయిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. రాజకీయాల్లో



పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, భవిష్యత్తులో ఏం జరుగుతుందో ముందుగానే నిర్ణయించడం సాధ్యం కాదన్నారు. భూముల యాజమాన్య వివాదాలు, నకిలీ పాస్‌బుక్కుల అంశాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉన్న వ్యవహారాలపై ప్రభుత్వం బహిరంగంగా వ్యాఖ్యానించడం సముచితం కాదని తెలిపారు. కోర్టుల్లో ఉన్న కేసుల్లో ప్రభుత్వ తరపున న్యాయవాదులు, గవర్నమెంట్ ప్లీడర్లు, అడ్వకేట్ జనరల్ తగిన వాదనలు వినిపిస్తారని చెప్పారు. ప్రైవేట్ వ్యక్తుల మధ్య తలెత్తే భూ వివాదాలకు న్యాయస్థానాలే సరైన పరిష్కార వేదిక అని పేర్కొన్న మంత్రి, ప్రభుత్వ పరిపాలనా పరిధిలోకి వచ్చే సమస్యల విషయంలో మాత్రం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### సీఎం వ్యాఖ్యలపై అనవసర వివాదం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై నెలకొన్న రాజకీయ వివాదాన్ని ప్రస్తావించిన మంత్రి, ఒక నిర్దిష్ట సందర్భంలో చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి చెప్పిన మాటల అసలు భావాన్ని పక్కనబెట్టి రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా వేదికలతో పాటు ఇతర మాధ్యమాల ద్వారా వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం జరుగుతోందని పేర్కొన్న ఆయన, వ్యాఖ్యలు చేసిన సందర్భం, వాటి నేపథ్యాన్ని పూర్తిగా అర్థం చేసుకోకుండా అపోహలు సృష్టించడం బాధాకరమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయ విమర్శలకు బదులుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపైనే ప్రభుత్వం దృష్టి సారిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ పోరాటం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- పీఆర్ఎల్ఐ, మూసీ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశ్నల వర్షం
- ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణ
- ఆరు గ్యారంటీల పూర్తి అమలు వరకు ఉద్యమం ఆగదని స్పష్టం



ప్రజానావ, యాదాద్రి భువనగిరి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రామచందర్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులను వెల్లడిస్తూ ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. భువనగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన రామచందర్‌రావు, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసీ ప్రక్షాళన వంటి ప్రాజెక్టుల అమలులో పారదర్శకత లోపిస్తోందని ఆరోపించారు. మూసీ నది ప్రక్షాళనకు తమ పార్టీ వ్యతిరేకం కాదని స్పష్టం చేసిన ఆయన, ప్రాజెక్టు అమలు విధానం, ఖర్చులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండించిన ఆయన, ధాన్యం సేకరణ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలదే కీలక బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్రం కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ విషయాన్ని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించిన రామచందర్‌రావు, దిగుబడి అంచనాలు, కొనుగోలు ప్రక్రియ, కేంద్రంతో సమన్వయం వంటి అంశాల్లో నిర్లక్ష్యం వల్లే సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు.

### ఆరు గ్యారంటీల అమలుపై ఒత్తిడి

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసిన ఆయన, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. గ్యారంటీలు పూర్తిగా అమలు అయ్యే వరకు బీజేపీ ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరచూ ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం కంటే ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ పనితీరును నిశితంగా గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

### కాళేశ్వరం విచారణపై ప్రశ్నలు

కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరగాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. విచారణ ప్రక్రియలో జాప్యం ఎందుకు జరుగుతోందనే విషయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. అనంతరం యాదగిరిగుట్టలో నిర్వహించిన బీజేపీ జిల్లా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడా మైదానం చెత్తకుప్పగా మారడంపై ఆందోళన

### హిమాయత్‌నగర్‌లో యువత కోసం ఏర్పాటు చేసిన ప్రాంగణం దుస్థితి

ప్రజానావ, మొయినాబాద్: మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలో యువత, చిన్నారుల క్రీడా కార్యకలాపాల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం ప్రస్తుతం చెత్త డంపింగ్ కేంద్రంగా మారడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రీడలకు ప్రోత్సాహం కల్పించాల్సిన ప్రదేశం చెత్త కుప్పలతో నిండిపోవడం వల్ల యువతకు అందుబాటులో లేకుండా పోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రాంగణాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. క్రీడా మైదానాన్ని యథాస్థితికి తీసుకురావడంతో పాటు యువతకు తిరిగి వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో గ్రామ యువత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని క్రీడా మైదానం, నర్సరీ వంటి సదుపాయాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం అదే ప్రదేశం చెత్త నిల్వ కేంద్రంగా మారడం విచారకరమని పేర్కొన్నారు. యువత ఆరోగ్యకరమైన వాతావరణంలో క్రీడలు ఆడే అవకాశం కల్పించడం ప్రభుత్వాలు, స్థానిక సంస్థల బాధ్యత అని అన్నారు.

### చర్యలకు అధికారుల హామీ

సమస్యపై స్పందించిన మున్సిపల్ అధికారులు, ప్రస్తుతం అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు. నెలాఖరులోపు డంపింగ్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేసి ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు కూడా క్రీడా మైదానాన్ని తక్షణమే పునరుద్ధరించి యువత, పిల్లలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. క్రీడా వసతులను కాపాడుతూ గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొని క్రీడా మైదానం పరిరక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కృష్ణా జలాశయాలకు చేరుతున్న వరద జలాలు

ప్రజానావ, నాగర్‌కర్నూల్: కృష్ణానది ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు స్వల్ప స్థాయిలో వరద జలాలు చేరుతున్నాయి. వర్షాల కారణం గా నదీ పరీవాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం పెరగడంతో ప్రధాన జలాశయాల్లోకి నీటి రాక కొనసాగుతోందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు మంగళవారం వేల క్యూసెక్కుల మేర నీటి ప్రవాహం నమోదైంది. ప్రాజెక్టులో అందు బాటులో ఉన్న నీటిలో భాగంగా నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి నీటిని విడుదల చేస్తూ సాగునీటి అవసరాలు తీర్చుతున్నారు. ప్రస్తుతం జూరాల జలాశయంలో నీటిమట్టం స్థిరంగా కొనసాగుతుండగా, నిల్వలు కూడా క్రమంగా మెరుగుపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా నీలం సంజీవరెడ్డి శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం గణనీయమైన నీటి నిల్వలు ఉన్నప్పటికీ, పూర్తి సామర్థ్యంతో పోలిస్తే ఇంకా నిల్వలను పెంచుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే, రాబోయే రోజుల్లో జూరాల, శ్రీశైలం సహా కృష్ణా బేసిన్‌లోని ఇతర ప్రాజెక్టులకు కూడా వరద ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నాయని జలవనరుల శాఖ అంచనా వేస్తోంది.


## ఇద్దరు రైతుల బలవన్మరణం

### జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో వేర్వేరు ఘటనలు

ప్రజానావ, జగిత్యాల/నిర్మల్: ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారంతో తెలంగాణలో మరోసారి ఇద్దరు రైతులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు వెలుగుచూశాయి. జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ సంఘటనలు స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన మానాల పెద్ద దుబ్బయ్య (60) కౌలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. ఈ ఏడాది పంట దిగుబడులు ఆశించిన స్థాయిలో రాకపోవడం, వ్యవసాయానికి చేసిన పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో ఆయన తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కౌలు భూముల సాగు కోసం చేసిన ఖర్చులు, ఇతర బాకీలు పెరగడంతో తీవ్ర మనోవేదనకు గురైన ఆయన మృతదేహం గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలం వద్ద గుర్తించబడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇక నిర్మల్ జిల్లా కడెం మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన రైతు సందు రాజేశ్వర్ (47) కూడా ఆర్థిక సమస్యల కారణంగా తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది. ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న అప్పులు పెరుగుతుండటంతో వాటిని తీర్చలేక ఆందోళన చెందుతున్న ఆయన, ఇంట్లోనే బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.
మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్
స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు కనీస అర్హత డిగ్రీ ఉండాలి
మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి
9948433277, 9014966169

మంగళవారం 9-6-2026
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మహాశయుడికి ఎదురుగాలి వీస్తోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా నిరసనల వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఇప్పటి ఇరాన్‌పై యుద్ధం చేయడాన్ని అమెరికా పౌరుల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి నిరసనల తెలిపారు. ఇక ప్రపంచమంతా డా ట్రంప్ యుద్ధ పిపాసపై మండిపడుతోంది. అనేక దేశాల ఆర్థిక సంక్షోభంలో పడ్డాయి. ఇంధనం దొరక్క అనేక దేశాల అల్లాడి పోతున్నాయి. ఈ తరుణంలో ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది.



# ట్రంప్‌కు వీసా దెబ్బ !

EDITORIAL

తాజాగా విదేశీ వృత్తి నిపుణుల హెచ్1బీ వీసాలకు ట్రంప్ సర్కార్ విధించిన లక్ష డాలర్ల ఫీజు చట్టవిరుద్ధమంటూ అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుతో అనేక కంపెనీలకు ఊరట లభించినట్లయ్యింది. దీనిపై ప్రవాస భారతీయ సంఘాల, డెమోక్రాట్లతో పాటు ట్రంప్ సొంత పార్టీ అయిన రిపబ్లికన్ నేతలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ పరిణామాల వీసాల జారీపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయన్న చర్చ జరుగుతోంది. అలాగే ఈ తీర్పుతో భారతీయులకు ప్రయోజనం ఎంతన్నది డా చర్చిస్తున్నారు. అమెరికా హెచ్-1బీ అనేది.. నాన్ ఇమిగ్రెంట్ వీసా. ప్రధానంగా ప్రత్యేక వృత్తుల్లో సాంతిక నైపుణ్యమున్న విదేశీయులను ఉద్యోగాల్లో నియమించుకోవటానికి యూఎస్ కంపెనీలను ఇది అనుమతిస్తుంది. అగ్రరాజ్యం ఏటా 65వేల మందికి ఈ వీసాలను జారీ చేస్తుంది. దీంతోపాటు అక్కడే మాస్టర్స్ చేసిన మరో 20వేల మందికి ఇవ్వాలనే నిబంధన ఉంది. అంటే మొత్తంగా ఏటా 85వేల హెచ్-1బీ వీసాల జారీ అవుతుంటాయి. ఈ వీసాల పొందినవారిలో దాదాపు 70శాతం మంది భారతీయులే ఉంటున్నారు. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉంది. సాధారణంగా వీసాల కోసం అయ్యే ఖర్చును కంపెనీల భరిస్తాయి. గతంలో ఇందుకోసం 2 వేల నుంచి 5 వేల డాలర్ల వర ఖర్చు కాగా.. గతేడాది సెప్టెంబరులో ఈ వీసా ఫీజును ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచేసారు. విదేశీ ఉద్యోగులపై ఆధారపడకుండా కంపెనీల అమెరికన్లను నియమించుకోవాలనే ఉద్దేశంతో ఈ ఫీజును పెంచారు. దీంతో భారతీయులపై పెను ప్రభావమే పడింది. ఈ స్థాయిలో ఫీజును భరించలేక చాలా కంపెనీల హెచ్-1బీ నియామకాలను తగ్గించాయి. ఈ ఫీజును సవాల్ చేస్తూ పల న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే హెచ్-1బీ వీసా ఫీజులపై విచారణ జరిపిన బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు.. అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలపనందున దానిని చట్టవిరుద్ధ పన్నుగా పరిగణిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ ఫీజు చెల్లబోదంటూ కీలక తీర్పు వెలవరించింది. దీంతో అమెరికా కంపెనీలపై తక్షణ ఆర్థికభారం తగ్గినట్లయ్యింది. అయితే, తీర్పు నేపథ్యంలో ఈ ఫీజును పూర్తిగా ఎత్తివేస్తారా? అంటే కాదనే సమాధానమే వినిపిస్తోంది. బోస్టన్ కోర్టు తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేస్తామని వైట్‌హౌస్ వర్గాల సూచనప్రాయంగా వెల్లడించాయి. అదే జరిగితే.. మరికొన్ని నెలల పాటు ఈ అంశం న్యాయస్థానాల్లో మగ్గనుంది. గతంలో కింది కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ సర్కారు అప్పీల్ చేసి గెలిచిన సందర్భాలూ ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే.. ఫీజు భారం నుంచి కంపెనీలకు పూర్తి మినహాయింపు దక్కనట్టే..! ఈ తీర్పు వల్ల ఏటా ఇచ్చే హెచ్-1బీ కోటాలో ఎలాంటి మార్పు ఉండదు. వీసా వస్తుందన్న గ్యారెంటీ డా లేదు. కాకపోతే.. ప్రస్తుతానికి ఫీజు భారం తగ్గడంతో ఈ అవకాశాన్ని అమెరికా కంపెనీల సద్వినియోగం చేసుకునే వీలంది. ఇప్పటి వృత్తి నిపుణుల కొరతతో సతమతమవుతున్న కంపెనీల.. మళ్లీ విదేశీ ఉద్యోగుల నియామకాల పెంచుకునే వీలంది. సాధారణంగా వీరిలో అత్యధిక అవకాశాల భారతీయుల దక్కుతాయి కాబట్టి.. మనవాళ్లకు కొంతమేర ఉపశమనం లభించినట్లేనని వృత్తి నిపుణుల భావిస్తున్నారు. అయితే అనేక వివాదాస్పద నిర్ణయాలతో ట్రంప్ ప్రజలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ వీసా నిబంధనల కారణంగా అమెరికాకు వచ్చే వృత్తి నిపుణులకు కొరత ఏర్పడింది. ఈ క్రమంలో హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ నిర్ణయాన్ని కొట్టివేస్తూ.. ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై అమెరికా లోని ప్రవాస భారతీయ సంఘాల హర్షం వ్యక్తం చేశాయి. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్ కి చెందిన చీఫ్ స్పందించారు. హెచ్-1బీ వీసా రుసుముపై ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఆధారిత వలసల వ్యవస్థపై స్థిరత్వాన్ని ఇది తిరిగి తీసుకొస్తుందన్నారు. అమెరికాలో సాంతిక, ఆరోగ్య సంరక్షణ, అధునాతన తయారీ రంగాల వృద్ధికి ప్రపంచంలోని ప్రతిభావంతుల అవసరమని ఇక్కడి నిపుణుల అభిప్రయాపడ్డారు. విధానపరమైన మార్పుల, చట్టబద్ధమైన అధికారం, ఆర్థిక గణాంకాలపై ఆధారపడి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇండియాస్పోరా ఎగ్జిటివ్ డైరెక్టర్ సంజీవ్ జోషిపురా కోర్టు తీర్పుపై హర్షాతిరేకాల తెలియజేశారు. అయితే, ట్రంప్ యంత్రాంగం ఈ విషయాన్ని ఇంతటితో ముగుస్తుందా.. లేదా అనే దానిపై అనుమానం వ్యక్తంచేశారు. ట్రంప్ యంత్రాంగానికి, న్యాయవ్యవస్థలకు మధ్య ఇటీవల జరిగిన పల వివాదాలను ప్రస్తావించారు. చట్టానికి విరుద్ధంగా.. విధానపరమైన అంశాలతో అమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసాదారుల కు మరిన్ని అడ్డంకుల సృష్టించవచ్చని హెచ్చరించారు. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం సంచలనం సృష్టించింది. ట్రంప్ నిర్ణయాన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పల డెమోక్రటిక్ రాష్ట్రాల కోర్టుల్లో సవాల్ చేశాయి. ఈక్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు మాత్రమే దీనిపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుపై ట్రంప్ యంత్రాంగం అప్పీల్ చేయనున్నట్లు తెలుస్తోంది.

# జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ

- ప్రాధాన్య రంగ రుణాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ హైమావతి




**ప్రజానావ, సిద్దిపేట:** జిల్లాలో ప్రాధాన్య, ప్రాధాన్యేతర రంగాల్లో నిర్దేశించిన రుణ లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా కన్సల్టేషన్ కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయ రుణాలు, ప్రాధాన్యతా రంగ రుణాలను మరింతగా అందించి లక్ష్యాలను చేరుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ ఆధారిత పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు రుణాలను ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయాలని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని బ్యాంకులు మొత్తం రూ.9,450 కోట్ల రుణాలు పంపిణీ చేసి 87.60 శాతం లక్ష్యాన్ని సాధించాయని తెలిపారు. ఇందులో ప్రాధాన్యతా రంగానికి రూ.6,746.65 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,658.86 కోట్లు, స్వయం సహాయక సంఘాలకు రూ.851.86 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కనీసం 90 శాతం లక్ష్యాన్ని సాధించేలా బ్యాంకులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ముద్ర, విద్యా రుణాలు, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ రంగాల్లో రుణాల పంపిణీని మరింత విస్తరించాలని కోరారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో రుణ మేళాలు నిర్వహించి రైతులకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతు వేదికలు, గ్రామసభల్లో పాల్గొని రుణాలపై అవగాహన కల్పించాలని, ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే రైతులకు తక్షణ సేవలు అందించేందుకు ఐడీఓసీలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని బ్యాంకు అధికారులకు ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు విలువ ఆధారిత శిక్షణలు అందించడంతో పాటు అంతరించిపోతున్న గొల్లభామ చీరల నేసే కళను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం వినూత్న వ్యాపార ప్రణాళికలు రూపొందించాలని, టెక్స్‌టైల్స్ పార్క్‌తో పాటు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు, స్వయం సహాయక సంఘాలకు అవసరమైన రుణాలు అందించడంతో పాటు గోదాముల నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు తగిన సలహాలు, ఆర్థిక సహకారం అందించి పంట దిగుబడులు తగ్గకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశం అనంతరం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం హరిబాబు మాట్లాడుతూ జిల్లాకు రూ.11,829 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.7,542 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1,675 కోట్లు, మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.9,675 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,155 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం హేమలత, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎం మకరంద్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్ఎంలు ఈ రాజయ్య, శ్రీనివాస్, డీసీసీబీ డీజీఎం విశ్వేశ్వర్, నాబార్డ్ డీడీఎం నిఖిల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, వ్యవసాయ, డీఆర్‌డీఏ అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 102 మొబైల్ ఫోన్ల రికవరీ

- ఏడాదిలో భాధితులకు 1744 మొబైల్స్ అందజేత
- ఎస్పీ కె.నరసింహ



**ప్రజానావ,సూర్యాపేట:**మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 102 ఫోన్లను రికవరీ చేసి ఎస్పీ నర్సింహా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా ఉంటే నష్టాలు తప్పవు అని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి అన్నారు. అత్యాశకు పోయిన ఆదమరిచి ఉన్నా సైబర్ మోసగాళ్లు ఆర్థిక నష్టం కలిగిస్తారు అని చెప్పారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు. ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్‌ను రికవరీ చేశారు అని తెలిపారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ( https://www.ceir.gov.in) నందు నమోదు చేసుకోవాలని కోరారు. ఫోన్ పోగొట్టుకున్న తక్షణమే మొబైల్‌ను బ్లాక్ చేసి వెంటనే మీ సేవ ద్వారా ధరఖాస్తు చేసి సంభందిత పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్‌ను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐటి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఐ టి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ సైబర్ వారియర్స్, మొబైల్ పోగొట్టుకున్న బాధితులుతదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల ధరలను తగ్గించాలి




**ప్రజానావ, మోత్కూరు:** ఇటీవల కేంద్రం ఎరువుల ధరలను భారీగా పెంచిందని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కె.ఆర్ భవన్‌లో మండల రైతు సంఘం 4వ, మహాసభ రైతు సంఘం మండల నాయకుడు మొగుళ్ళ తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు సకాలంలో రైతుబంధు అందించాలని, రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయాలని, వ్యవసాయ మార్కెట్‌లలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే ఎగుమతి చేయాలని కోరారు. వర్షాకాలం వస్తున్న తరుణంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, పెంచిన మద్దతు ధరలను పున: పరిశీలించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకే మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించని యెడల జిల్లాలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొగుళ్ళ తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పైళ్ళ సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దొండ ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా కడమంచి వీరస్వామి, కోశాధికారిగా కొమ్ము రాములు కార్యవర్గ సభ్యులుగా కళ్లెం నర్సయ్య, కొల్లు లక్ష్మయ్య, ఎర్రబాబు, బుశిపాక అంజయ్య, కట్కూరి జగన్మోహన్ రెడ్డి, మదూరి సోమిరెడ్డి, పంగ శ్రీహరి, నిలిగొండ అశోక్ , ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం బిసి హక్కుల సాధన

## అండర్ 15 జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీల్లో విజేతల ఎంపిక



**ప్రజానావ, భద్రాచలం:** ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బందారి ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలంలోని గ్రిప్ ఎంఎంఏ జిమ్‌లో అండర్-15 జిల్లా స్థాయి బాలబాలికల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో కే భావన, ఆర్ అక్షయ భవాని, ఎం హాసిని విజేతలుగా నిలవగా, బాలుర విభాగంలో ఆర్ గణేష్, ఎం గణేష్, ఏ జోనాతన్, కే సోహిత్, ఆర్ రేవంత్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. పోటీల నిర్వహణలో బాక్సింగ్ కోచ్‌లు పఠాన్ యాకూబ్, ఎస్.కే. అర్షద్ కీలకపాత్ర పోషించారు. చీఫ్ ప్యాట్రన్ కామేష్ విజేతలను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

# శివాజీ స్ఫూర్తితో ధర్మ పరిరక్షణకు ముందుకు రావాలి

- గుమ్మడిదలలో ఘనంగా హిందూ సమ్మేళనం
- హిందూ సమాజ ఐక్యతే దేశ బలానికి పునాది
- వీహెచ్‌పీ ప్రాంతీయ ఉపాధ్యక్షురాలు సునీతా రామ్మోహన్



**ప్రజానావ, జిన్నారం:**హిందూ ధర్మ పరిరక్షణ, దేశ రక్షణ కోసం యువత ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని వీహెచ్‌పీ ప్రాంతీయ ఉపాధ్యక్షురాలు సునీతా రామ్మోహన్ పిలుపునిచ్చారు. గుమ్మడిదలలో సోమవారం నిర్వహించిన హిందూ సమ్మేళనం హిందూ సమాజ ఐక్యత, ధార్మిక చైతన్యం, దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హిందూ సమాజం దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు, దేశభక్తిని నేటి యువత ఆ దర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సమాజంలో ఐక్యత, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందినప్పుడే దేశం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ధర్మ పరిరక్షణతో పాటు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ధర్మ పరిరక్షణ, జాతీయ చైతన్యానికి సంబంధించిన సం దేశాలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆర్జీపీ సీఈఓ అమోగ్ దేశపతి, జాతీయ సాహిత్య పరిషత్తు ప్రాంత ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ మూర్తి, హిందూ సమ్మేళన సమితి మండల సమన్వయ కర్త జైపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్, గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, ఆధ్యాత్మికవేత్త బ్రహ్మం, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

**ప్రజానావ, కొణిజర:**కొణిజర్ల మండలంలోని రైతులకు పచ్చిరొట్ట ఎరువుల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీలుగు, జనుము విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి ఆయా రైతు వేదికల వద్ద కూపన్ల పంపిణీ చేపట్టనున్నారు. విత్తనాలు పొందదలచిన రైతులు తప్పనిసరిగా పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. మొదటి ప్రాధాన్యతగా సంబంధిత భూమి యజమానులు స్వయంగా హాజరు కావాలని పేర్కొన్నారు. కొణిజర్ల, మలుపల్లి, తుమ్మలపల్లి గ్రామాలకు చెందిన రైతులకు భాసవాపురం రైతు వేదికలో, మునగాల, లింగగూడెం, గోపవరం, కాచవరం, ఎతనకుంట, కొండావనమాల గ్రామాల రైతులకు కూడా భాసవాపురం రైతు వేదికలో కూపన్లు అందజేయనున్నారు. గుబ్బగుర్తి, పల్లిపాడు క్లస్టర్ల రైతులకు గుబ్బగుర్తి రైతు వేదికలో కూపన్లు జారీ చేయగా, విత్తనాల పంపిణీ గుబ్బగుర్తి వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా జరుగుతుంది. తనికెళ్ల క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు తనికెళ్ల రైతు వేదికలో కూపన్లు అందజేయనున్నారు. సబ్సిడీ అనంతరం రైతులు చెల్లించాల్సిన ధరలు జీలుగు 30 కిలోల ప్యాకెట్‌కు రూ.2,452.50, జనుము 40 కిలోల ప్యాకెట్‌కు రూ.3,110గా నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పచ్చిరొట్ట సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

## చామాపురంలో బడిబాట

- ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి
- మండల విద్యాధికారి కె. రఘురామ్ రెడి



**ప్రజానావ, మోటకొండూర్:** మోటకొండూర్ మండలంలోని చామాపురం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. రఘురామ్ రెడ్డి, గ్రామ సర్పం చ్ వాకిటి లింగారెడ్డి, గ్రామ కార్యదర్శి అవనిత, ఎఎపి బి. జయమ్మ, ఉపాధ్యాయులు బోనాల రమేష్, ఎం. నాగరాజం, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె. రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ చామాపురం గ్రామానికి ప్రీ-ప్రైమరీ సెక్షన్ మంజూరైందని తెలిపారు. అలాగే టీచర్లు, ఆయా పోస్టులు కూడా మంజూరయ్యాయని తెలిపారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు 16వ తేదీలోపు మోటకొండూర్ ఎంఆర్సీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి వెలుపల ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడంతో పాటు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సర్పంచ్ వాకిటి లింగారెడ్డి గ్రామస్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, మౌలిక సదుపా యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి చిన్నారి విద్యాభ్యాసం కోసం గ్రామస్థులు సహకరించాలని కార్యక్రమంలో పాల్గొన్నవారు కోరారు.

## వైభవంగా నిత్య కల్యాణం

**ప్రజానావ, భద్రాచలం:** దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల సీతారామచంద్ర స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 4 గంటలకే అర్చక స్వాములు సుప్రభాత సేవ నిర్వహించారు. ఆరాధన అర్చన బాల భోగం నివేదన అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఎనిమిది గంటలకు ఉత్సవ మూర్తులను వధూవరులుగా అలంకరించి మంగళ వాయిద్యాలతో బేడ మండప వద్దకు వేంచేసి పుణ్యాహసనంయోత్రధారణ గావించి కన్నుల పండుగగా నిత్యకళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే దామోదర్ రావు, ఆలయ సూపర్డెంట్ లింగాల సాయిబాబా, అర్చకులు, వేద పండితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేసులను త్వరగా ఛేదించాలి

- మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి
- బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన సేవనంపై ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి
- ఎస్పీ మహేష్ బి. గితే



**ప్రజానావ, సిరిసిల్ల :** జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు నమోదైన కేసుల్లో నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం అందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల దర్యాప్తు, నేరస్తుల గుర్తింపు, కేసుల నిర్వహణలో వేగం, పారదర్శకత పెంచాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0 (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ అండ్ సిస్టమ్స్), ఈ–సాక్ష్య వ్యవస్థలను పూర్తి స్థాయిలో వినియోగించి డిజిటల్ ఆధారాల సేకరణ, భద్రపరిచే ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్, భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలు (సోప్స్) గురించి పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, గ్యాంబ్లింగ్ పై ఆకస్మిక తనిఖీలు చేపడుతూ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసుల్లో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచాలని, గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు సాయంత్రం వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపాన సేవనాన్ని అరి కట్టేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగం గా ప్రజలకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మాధకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలపై, మహిళల భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐలు శ్రీనివాస్, నాగేశ్వర రావు, వెంకటేష్, మొగిలి, ఎస్.ఐలు, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోక్సో కేసులో సంచలన తీర్పు

**నిందితుడికి 20ఏళ్ల జైలు, రూ. 5వేల జరిమానా**



**ప్రజానావ, సిరిసిల్ల:** మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించా రు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా గం భీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మైనర్ బాలికపై గోరింటాల గ్రామా నికి చెందిన కోటగిరి శ్రీనివాస్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు నిర్వహించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు 15 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సాక్ష్యా ధారాలు, శాస్త్రీయ ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడి నేరం రుజువు కావడంతో 20ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది.

**శిక్ష నుంచి తప్పించుకోలేరు**

సమాజంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరూ శిక్ష నుంచి తప్పించుకోలేరని, పోలీసులు–ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. కేసు దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు సంబంధిత పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## సిరిసిల్ల సర్కిల్ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వెల్లడి**

**సెస్ సిరిసిల్ల సర్కిల్ యూనియన్ అధ్యక్షుడిగా తిరుపతి ఎన్నిక**



**ప్రజానావ, సిరిసిల్ల :** సెస్ సిరిసిల్ల సర్కిల్ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర యూనియన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సెస్ సిరిసిల్ల సర్కిల్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నికలు రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్. తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిహెచ్. సుధాకర్ రెడ్డి, రీజినల్ సెక్రటరీగా కే. దేవయ్య, అడిషనల్ సెక్రటరీగా ఎన్. స్వామిలు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ ఎన్నికలను రాష్ట్ర అధ్యక్షులు వేమూనూరి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ జి. సాయిబాబాల సారథ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్కమ్ అధ్యక్షులు బి. రఘునందన్, డిస్కమ్ సెక్రటరీ ఎస్ వి రమణారావు, అడిషనల్ సెక్రటరీ ఎండి. అరిఫుద్దీన్లతో పాటు సిద్దిపేట ఆర్ఎస్ వీరభద్రం, కరీంనగర్ అధ్యక్షులు టి. మహేందర్ రావు, అర్ఎస్ రంగు వెంకటనారాయణ, జగిత్యాల అర్ఎస్ ఎండి. అజీజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర, డిస్కమ్, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫీజు నియంత్రణ చట్టంపై మాట తప్పిన కాంగ్రెస్

**బీఆర్ఎస్వీ నేత కంచర్ల రవి గౌడ్**

**సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ మీడియా సమావేశం**




**ప్రజానావ, సిరిసిల్ల :** ఎన్నికల సమయంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విమర్శించారు. మంగళవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉపశమనం కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వారి సమస్యలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేసి విద్యా సంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు మట్ట శ్రీనివాస్, సదుల శేఖర్, బైకని వేణుగోపాల్ యాదవ్, బల్యాల ప్రవీణ్, ఎస్కె జుమీర్, అనుమల్ల శివ గౌడ, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ కార్యలయంలో సీపీ తనిఖీ



**ప్రజానావ, హుజూరాబాద్:** వార్షిక తనిఖీల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మంగళవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ నిర్వహణ, పెండింగ్ కేసులు, రికార్డులను సమీక్షించారు. కార్యాలయానికి చేరుకున్న సీపీకి సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించగా, అనంతరం కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీసింగ్‌లో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించాలని అధికారులను ఆదేశించారు. సీసీటీఎన్ఎస్ 2.0, ఈ–సాక్ష్య వ్యవస్థల్లో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను జూన్ 15లోగా నమోదు చేయాలని సూచించారు. పాత కేసులతో పాటు కొత్తగా నమోదయ్యే కేసుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని, ఆధారాల సేకరణలో ఈ–సాక్ష్య యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. గత నెలలో కరీంనగర్‌లోని నగల షోరూంలో జరిగిన దోపిడీ ఘటన నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు చెప్పారు. నగల దుకాణాలు, బ్యాంకులు, లాడ్జిలు, హోటళ్లలో భద్రతా ప్రమాణాలను పరిశీలించి, సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసినట్లు వెల్లడించారు. భద్రతా లోపాలు ఉన్న యాజమాన్యాలకు ఇప్పటికే నోటీసులు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, రామకృష్ణ, వెంకట్, శ్రీనివాస్, ఎస్సైలు స్వాతి, ఆవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణయే లక్ష్యంగా వాహనాల తనిఖీ

- అసాంఘిక శక్తులు, అనుమానిత వ్యక్తుల కట్టడికే జిల్లా వ్యాప్తంగా తనిఖీలు
- సిరిసిల్ల ఎల్లమ్మ సర్కిల్ వద్ద తనిఖీల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే




**ప్రజానావ, సిరిసిల్ల :** ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా మంగళవారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని ఎల్లమ్మ సర్కిల్ వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొని క్షేత్రస్థాయిలో తనిఖీలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల డాక్యుమెంట్లు పరిశీలించాలని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నెంబర్ ప్లేట్లు కలిగిన వాహనాలను సీజ్ చేయాలని, మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక శక్తులు, అనుమానిత వ్యక్తుల కట్టడి అలాగే నేరాల నివారణ కోసమే జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలకు ప్రజలందరూ సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ వెంట ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలి

- సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంలను సందర్శించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజానావ, సిరిసిల్ల :** ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాంలో ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాల్లోని ధాన్యం హమాలీల సంఖ్యను మరింత పెంచి అన్‌లోడింగ్ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని, అన్‌లోడ్ అయిన వాహనాలను ధాన్యం లోడింగ్ కోసం ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం నిల్వ చేస్తున్న తీరు, గోదాముల సామర్థ్యం వివరాలను అధికారులను అడిగి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుండి వాహనాలను జాప్యం చేయకుండా లోడింగ్ చేసి తరలించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్శనలో పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్ తదితరులు ఉన్నారు.

## అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

**పంట నష్టాలు, ఆర్థిక ఇబ్బందులతో ఒకరు..**

**అప్పుల భారంతో మరొకరు**

**జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో విషాదం**

**ప్రజానావ,జగిత్యాల/నిర్మల్:** ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారం ఇద్దరు రైతుల ప్రాణాలను బలిగొన్నాయి. జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో వేర్వేరు చోట్ల జరిగిన ఈ ఘటనలు రైతు కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి. జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన మానాల పెద్ద దుబ్బయ్య (60) అనే దళిత రైతు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పలువురి భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న ఆయనకు ఈ ఏడాది వరి పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో పాటు గిట్టుబాటు ధర కూడా లభించలేదు. దీంతో పెట్టుబడి బాకీలు, కౌలు డబ్బులు చెల్లించలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం ఇంటి నుంచి వెళ్లిన దుబ్బయ్య మంగళవారం ఉదయం చందయ్యపల్లి రోడ్డులో తాను కౌలుకు సాగు చేసిన పొలం వద్ద మృతదేహంగా కనిపించాడు. మృతుడి కుమారుడు లక్ష్మి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బుగ్గారం ఎస్సై జి. సతీష్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం బుగ్గారంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు.

నిర్మల్ జిల్లా కడెం మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన రైతు సందు రాజేశ్వర్ (47) కూడా అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు పెరగడంతో తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురైన ఆయన, అప్పులు తీర్చలేక మానసికంగా కుంగిపోయాడు. ఈ నేపథ్యంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు జిల్లాల్లో ఒకే రోజు ఇద్దరు రైతులు అప్పుల భారంతో ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

## కలప అక్రమ నిల్వలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడి

- 35 కలప దుంగలు స్వాధీనం
- అటవీశాఖ అధికారులకు అప్పగింత
- టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నటేష్





**ప్రజానావ, సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన చంద్రమౌళి తన ఇంటి ఆవరణలో అటవీ శాఖ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా 35 కలప దుంగలను నిల్వ ఉంచడాన్నా విశ్వసనీయ సమాచారం మేరకు టాస్కోర్స్ సిబ్బంది అక్రమ కలప నిల్వలు, రవాణాపై మెరుపు దాడులు చేశారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ దాడిలో గుర్తించిన 35 కలప దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నటేష్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలప దుంగలను తదుపరి చర్యల నిమిత్తం అటవీశాఖ సెక్షన్ అధికారి పద్మలతకు అప్పగించినట్లు వెల్లడించారు. అక్రమంగా కలప నిల్వలు, రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలు అటవీ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు తిరుపతి, ఉమాపతి, రాజేష్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి చేయూత

**ప్రజానావ, సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణ సుందరయ్యనగర్, సిక్ వాడకు చెందిన లాకెన్ సింగ్–లక్ష్మి కౌర్‌ల కూతురు గీత వివాహం సందర్భంగా మంగళవారం స్థానిక 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రేణుక–రాజు 50 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వధువు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ కల్లూరి రేణుక రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. గడ్డం వెంకటేష్, కోడూరి మల్లేశం, అడిగొప్పుల దేవదాస్, కొండి రాజు, మేర్గ భూమయ్య అలాగే వధువు బంధువులు పాల్గొన్నారు.



## గిరిజన మహానాయకుడు బిర్సా ముండా వర్ధంతి



**ప్రజానావ, కోనరావుపేట:** గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన మహానాయకుడు బిర్సా ముండా 126వ వర్ధంతిని కోనరావుపేట మండలంలోని జై సేవాలాల్ భూక్యా రెడ్డి గిరిజన తండాలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్, ముఖ్య అతిథిగా హాజరై బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ నాయక్ మాట్లాడుతూ బిర్సా ముండా గిరిజనుల హక్కులు, భూముల పరిరక్షణ కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక అభివృద్ధి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గిరిజన సంస్కృతిని సంప్రదాయాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే మహిళలను చేతి వృత్తి తయారు చేసే గిరిజన వస్త్రాలను రేపటి తరానికి అందించడానికి మహిళలకు ప్రత్యేక రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శారద బాయి, సరిత ,రాజేశ్వరి, మహిళా సంఘు సభ్యురాలు అమృత, మేన , పులా బాయి, మాజీ సర్పంచ్ ప్రమీల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పీవోకేలో ఉద్రిక్తత

- లాంగ్ మార్చ్‌కుముందు రక్తపాతం
- నిరసనకారులు - భద్రతా బలగాల ఘర్షణల్లో భారీ ప్రాణనష్టం
- ముజఫరాబాద్ వైపు మార్చ్‌ను అడ్డుకునేందుకు పాక్ యంత్రాంగం కట్టుదిట్టం
- అణచివేతపై అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆందోళనలు




**శ్రీనగర్:** పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో రాజకీయ, సామాజిక ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్నాయి. ఇటీవల రావల్‌కోట్‌లో జరిగిన హింసాత్మక ఘటనల అనంతరం మొత్తం ప్రాంతం ఉద్రిక్త పరిస్థితులను ఎదుర్కొంటోంది. నిరసనకారులు, భద్రతా బలగాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల్లో పలువురు ప్రాణాలు కోల్పోగా, వందల సంఖ్యలో గాయపడినట్లు వివిధ వర్గాల నివేదికలు వెల్లడిస్తున్నాయి. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, విద్యుత్ ఛార్జీల భారం, ఆర్థిక సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు ముజఫరాబాద్ వైపు భారీ లాంగ్ మార్చ్ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని నిలువరించేందుకు పాక్ భద్రతా బలగాలు విస్తృత స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు సమాచారం. ప్రాంతవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధించడంతో పాటు అనేక ప్రాంతాల్లో రాకపోకలను పరిమితం చేసినట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామాలపై భారత్ స్పందిస్తూ, పీవోకేలో జరుగుతున్న పరిణామాల పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడి ప్రజల హక్కులు, భద్రతను కాపాడే విషయంలో అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని భారత విదేశాంగ శాఖ సూచించింది. ఘర్షణల నేపథ్యంలో పలువురు రాజకీయ కార్యకర్తలు, సామాజిక సంఘాల ప్రతినిధులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు, నిరసనకారులపై బలప్రయోగం జరుగుతోందని మానవ హక్కుల సంస్థలు ఆరోపిస్తుండగా, భద్రతా బలగాలు మాత్రం తమ చర్యలు చట్టబద్ధమైనవేనని స్పష్టం చేస్తున్నాయి. రావల్‌కోట్‌తో పాటు ముజఫరాబాద్, మిర్పూర్, భింబర్, గిల్గిట్-బాల్టిస్తాన్ ప్రాంతాలకు కూడా ఆందోళనలు విస్తరించినట్లు తెలుస్తోంది. దీంతో పీవోకేలో పరిస్థితులు ఎటువైపు దారితీస్తాయనే అంశం అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా, విదేశాల్లో నివసిస్తున్న కశ్మీరీ వర్గాలు కూడా పీవోకే పరిస్థితులపై నిరసనలు చేపడుతున్నాయి. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని పలు అంతర్జాతీయ సంస్థలు, ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వాలను కోరుతున్నారు. ప్రస్తుతం ముజఫరాబాద్ వైపు జరగనున్న లాంగ్ మార్చ్‌పై అందరి దృష్టి నెలకొంది. ఈ కార్యక్రమం పీవోకే రాజకీయ పరిణామాలపై కీలక ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రాణాలు తీసిన అతివేగం


**బస్సు, బైక్‌ను ఢీకొన్న కారు**

**ఆరుగురు దుర్మరణం**

**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. జల్గావ్ జిల్లా అమల్నేర్-ధూలే జాతీయ రహదారిపై మంగ్రూల్ గ్రామం సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన ఈ ప్రమాదం స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసుల వివరాల ప్రకారం.. అతివేగంగా ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రాష్ట్ర రవాణా సంస్థ (ఆర్టీసీ) బస్సును, అనంతరం ఓ మోటార్‌సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు కారు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో గుజరాత్ రాష్ట్రంలోని వ్యారా ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, ధారంగావ్‌కు చెందిన ఓ మోటార్‌సైకిల్‌దారుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మృతులు అమల్నేర్‌లో జరగనున్న కుటుంబ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తుండగా ఈ విషాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ప్రమాద సమయంలో కారులో ఉన్న ఓ చిన్న బాలుడు వాహనంలో చిక్కుకుపోగా, స్థానికులు సాహసోపేతంగా అతడిని సురక్షితంగా బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తత..

- భారతీయులున్న చమురు నౌకపై అమెరికా దాడి
- ఇరాన్ వైపు ప్రయాణిస్తున్న ట్యాంకర్‌ను అడ్డుకున్న యూఎస్ నౌకాదళం
- 24 మంది భారతీయ నావికులను సురక్షితంగా రక్షించిన ఒమన్ అధికారులు
- సముద్ర దిగ్బంధం ఉల్లంఘన నేపథ్యంలో చర్య తీసుకున్నామని అమెరికా వివరణ



**టెహ్రాన్:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం సముద్ర మార్గాలపై కూడా స్పష్టంగా కనిపిస్తోంది. హార్ముజ్ జలసంధి సమీపంలో ప్రయాణిస్తున్న ఒక చమురు ట్యాంకర్‌పై అమెరికా సైన్యం చేపట్టిన చర్య అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనలో నౌకలో ఉన్న 24 మంది భారతీయ నావికులు సురక్షితంగా బయటపడడం ఊరటనిచ్చింది. అమెరికా సెంట్రల్ కమాండ్ విడుదల చేసిన వివరాల ప్రకారం, పలావు జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంటీ మారివెక్స్' చమురు ట్యాంకర్‌పై లక్ష్యిత చర్య చేపట్టారు. అమెరికా అమలు చేస్తున్న సముద్ర ఆంక్షలు, భద్రతా నిబంధనలను పట్టించుకోకుండా నౌక తన ప్రయాణాన్ని కొనసాగించిందని, పలుమార్లు హెచ్చరించినప్పటికీ స్పందించలేదని అమెరికా అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నౌక కదలికలను నిలిపివేయడానికి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించినట్లు అమెరికా వెల్లడించింది. దాడి అనంతరం నౌకలోని ఇంజిన్ విభాగంలో మంటలు చెలరేగడంతో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. వెంటనే సహాయక చర్యలు ప్రారంభించగా, ఒమన్ నౌకాదళం, భారతీయ అధికారుల సమన్వయంతో నౌకలోని సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నౌకలో ఉన్న 24 మంది సిబ్బంది భారతీయులేనని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. వారందరినీ సురక్షితంగా రక్షించి ఒమన్‌లోని మసిరా ద్వీపానికి తరలించినట్లు తెలిపింది. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, నౌకపై చర్యకు ముందు అమెరికా నౌకాదళం హెచ్చరికలు జారీ చేసినట్లు తమకు సమాచారం ఉందన్నారు. ప్రమాద సమయంలో భారతీయ నావికులను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకున్న ఒమన్ ప్రభుత్వానికి, అక్కడి రక్షణ శాఖ అధికారులకు భారత్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, ఇరాన్ చుట్టూ అమలవుతున్న సముద్ర భద్రతా చర్యల నేపథ్యంలో ఇప్పటికే పలువురు నౌకలను తనిఖీ చేసినట్లు అమెరికా సైన్యం వెల్లడించింది.



## చల్లారిన ఇజ్రాయెల్ - ఇరాన్ ఉద్రిక్తత

- నెతన్యాహుకు అమెరికా అధ్యక్షుడి సూచనలు
- ఇరాన్ నుంచి దాడులు ఆగుతాయనే హామీ కోరిన ఇజ్రాయెల్ ప్రధాని
- తాత్కాలిక విరమణతో ఉపశమనం పొందిన మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు

**వాషింగ్టన్ డీసీ:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఇటీవల నెలకొన్న తీవ్ర సైనిక ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేరుగా జోక్యం చేసుకున్నట్లు అంతర్జాతీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బీరుట్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ టెల్‌అవీవ్‌పై క్షిపణుల దాడులు చేపట్టిన వేళ, పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని ట్రంప్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. ఇరాన్‌తో దౌత్యపరమైన పరిష్కారం సాధించే ప్రయత్నాలకు యుద్ధ వాతావరణం ఆటంకం కలిగించే అవకాశం ఉందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సమాజం నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రతిస్పందనను పరిమితం చేయాల్సిన అవసరాన్ని ఆయన నెతన్యాహు దృష్టికి తీసుకెళ్లినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే, ఇరాన్ నుంచి భవిష్యత్తులో ఎలాంటి దాడులు జరగవని స్పష్టమైన హామీ లభిస్తేనే సైనిక చర్యలను తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని నెతన్యాహు ట్రంప్‌కు తెలియజేసినట్లు సమాచారం. మరోవైపు, ఇజ్రాయెల్ దాడులు నిలిపివేస్తే తాము కూడా ఉద్రిక్తతలను మరింత పెంచబోమని ఇరాన్ మధ్యవర్తుల ద్వారా సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య కొనసాగుతున్న ఘర్షణలకు ప్రస్తుతం తాత్కాలిక విరామం లభించినట్లు అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. సోమవారం జరిగిన పరిణామాల్లో అమెరికా నేరుగా యుద్ధంలో పాల్గొనక పోయినా, ఇరాన్ క్షిపణులను అడ్డుకునే విషయంలో ఇజ్రాయెల్‌కు రక్షణ సహకారం అందించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, అమెరికాలోని ఇజ్రాయెల్ రాయబారి యెచియెల్ లీటర్ ఈ వివాదంపై స్పందిస్తూ ట్రంప్, నెతన్యాహుల మధ్య ఉన్న సుదీర్ఘ స్నేహాన్ని గుర్తు చేశారు. వారి మధ్య అభిప్రాయ భేదాలు సహజమేనని, వాటిని అతిశయోక్తిగా చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ అభ్యర్థన మేరకే ఇజ్రాయెల్ తన సైనిక చర్యల్లో కొంత సంయమనం పాటించిందని, అయితే దేశ భద్రతకు ముప్పు ఏర్పడితే తగిన ప్రతిస్పందన తప్పదనే విషయాన్ని అమెరికా నాయకత్వం కూడా అర్థం చేసుకుంటోందని లీటర్ పేర్కొన్నారు. ఈ పరిణామాలు అమెరికా-ఇజ్రాయెల్ సంబంధాలు, మధ్యప్రాచ్య భద్రతా పరిస్థితులపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తికర చర్చకు దారితీశాయి.

## తలేగావ్ ఎంఐడీసీలో విషాదం

- గ్యాస్ లీక్‌తో ఇద్దరు కార్మికుల మృతి
- మరో ముగ్గురికి తీవ్ర అస్వస్థత.. ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభం



**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్రలోని పూణె జిల్లా మావల్ తాలూకా తలేగావ్ ఎంఐడీసీ పారిశ్రామిక ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. షాఫ్లర్ ఇండియా కంపెనీ ప్లాంట్‌లో కార్బన్ డయాక్సైడ్ గ్యాస్ లీక్ కావడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అధికారుల వివరాల ప్రకారం.. ప్లాంట్‌లో ఆకస్మికంగా గ్యాస్ లీక్ కావడంతో ఆ ప్రాంతంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోయాయి. దీంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న కార్మికులు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటనలో వైభవ్ తోరత్, గణేష్ ఉంబ్రే అనే కార్మికులు ప్రాణాలు కోల్పోగా, అస్వస్థతకు గురైన మరో ముగ్గురిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన గుర్తించిన వెంటనే ప్లాంట్‌లో అత్యవసర హెచ్చరిక అలారం మోగించి కార్మికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతరం సాంకేతిక బృందాలు గ్యాస్ లీక్‌ను అదుపులోకి తీసుకువచ్చాయి. ప్రమాదానికి సాంకేతిక లోపం కారణమా, లేక మానవ తప్పిదమా అనే అంశాలపై పోలీసులు, పారిశ్రామిక భద్రతా విభాగం అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకోగా, మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## ట్రంప్‌వి మాటలే.. ఫలితం మాత్రం శూన్యం

- త్వరలోనే ఒప్పందం' అంటూ నెలలుగా పునరావృతమవుతున్న ప్రకటనలు
- అమెరికా అధ్యక్షుడి అంచనాలపై పెరుగుతున్న అనుమానాలు
- మార్చి నుంచి పదుల సంఖ్యలో వ్యాఖ్యలు చేసినా పురోగతి కనిపించని చర్చలు



**వాషింగ్టన్ డీసీ:** ఇరాన్‌తో దౌత్యపరమైన ఒప్పందం కుదిరే దశకు చేరుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలుమార్లు ప్రకటించినప్పటికీ, ఆ దిశగా ఇప్పటివరకు స్పష్టమైన ఫలితాలు కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని నెలలుగా ట్రంప్ చేస్తున్న వరుస ప్రకటనలు, వాస్తవ పరిణామాల మధ్య వ్యత్యాసంపై విశ్లేషకులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.ఏప్రిల్ ప్రారంభంలో ట్రంప్ స్పందిస్తూ, ఇరాన్‌తో చర్చలు కీలక దశకు చేరుకున్నాయని, స్వల్ప కాలంలోనే ఒప్పందం ఖరారవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఆయన పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత కూడా చర్చలు కొలిక్కి వచ్చినట్లు ఎలాంటి అధికారిక సంకేతాలు వెలువడలేదు. అయినప్పటికీ, ఆ తర్వాత కూడా వివిధ సందర్భాల్లో ట్రంప్ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. మీడియా ఇంటర్వ్యూలు, బహిరంగ సభలు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఇరాన్‌తో చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయని, తుది ఒప్పందం సమీపంలోనే ఉందని పదేపదే పేర్కొన్నారు మార్చి చివరి నుంచి ఇప్పటివరకు అనేక సందర్భాల్లో ఇరాన్ అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తోందని, త్వరలోనే కీలక నిర్ణయం వెలువడుతుందని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు రాజకీయ పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. అయితే ఆ ప్రకటనలకు అనుగుణంగా ఎలాంటి పురోగతి బయటపడకపోవడంతో ఆయన వ్యాఖ్యల విశ్వసనీయతపై చర్చ మొదలైంది.మే నెలలో కూడా మధ్యప్రాచ్య దేశాల అభ్యర్థనల మేరకు కొన్ని సైనిక చర్యలను వాయిదా వేసినట్లు ట్రంప్ వెల్లడించారు. ఇందుకు కారణం ఇరాన్‌తో చర్చలు కీలక దశలో ఉండటమేనని ఆయన చెప్పారు. అయినప్పటికీ, చర్చల ఫలితాలపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఇటీవల కూడా పలువురు మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ట్రంప్ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇరాన్‌తో తుది అవగాహనకు చేరువలో ఉన్నామని, ప్రాంతీయ ఉద్రిక్తతలు ఆ ప్రక్రియను దెబ్బతీయకూడదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే పలు రాజకీయ సభల్లో అమెరికా ప్రతిపాదనలకు ఇరాన్ సానుకూలంగా స్పందిస్తోందని వ్యాఖ్యానించారు.అయితే నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రకటనలకు తగిన ఫలితాలు కనిపించకపోవడంతో అంతర్జాతీయ వర్గాలు, మార్కెట్ విశ్లేషకులు మరింత జాగ్రత్తగా స్పందిస్తున్నాయి. చర్చలపై అధికారికంగా నిర్ధారిత పురోగతి వెలువడే వరకు ట్రంప్ ప్రకటనలను అంచనాలుగానే చూడాలని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్ అంశంపై అమెరికా పరిపాలన భవిష్యత్ వ్యూహం ఏమిటి, చర్చలు నిజంగా ఎటువైపు సాగుతున్నాయనే విషయంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కొనసాగుతోంది

## రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ
- అఫిడవిట్లో కేసు వివరాలు వెల్లడించలేదన్న ఈసీ
- రాజకీయ కక్షసాధింపేనని కాంగ్రెస్ ఆరోపణ



**భోపాల్:** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగినఎంపీ, సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు స్క్రూటినీ సందర్భంగా తిరస్కరించారు. నామినేషన్ పత్రాలతో పాటు సమర్పించిన అఫిడవిట్లో ఆమెకు సంబంధించిన న్యాయపరమైన వ్యవహారాన్ని ప్రస్తావించలేదనే అభ్యంతరాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీ సచివాలయ వర్గాలు వెల్లడించాయి. నామినేషన్ల పరిశీలన సందర్భంగా బీజేపీ నేతలు, ఆ పార్టీ అభ్యర్థి మహేష్ కేవట్ తరఫు ప్రతినిధులు రిటర్నింగ్ అధికారికి అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తెలంగాణలోని ఒక కోర్టులో మీనాక్షి నటరాజన్కు సంబంధించిన కేసు పెండింగ్లో ఉందని, ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులు తమపై ఉన్న అన్ని న్యాయపరమైన కేసుల వివరాలను అఫిడవిట్లో వెల్లడించాల్సి ఉన్నప్పటికీ ఆమె ఆ సమాచారాన్ని సమర్పించలేదని బీజేపీ వాదించింది. ఈ అభ్యంతరాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి, ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరిగిందని భావించి ఆమె నామినేషన్ను తిరస్కరించినట్లు సమాచారం. దీంతో రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో మధ్యప్రదేశ్ రాజకీయాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా, నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి క్రిమినల్ కేసు నమోదు కాలేదని, కేవలం కోర్టు నుంచి షోకాజ్ నోటీసు మాత్రమే జారీ అయిందని పార్టీ నేతలు పేర్కొన్నారు. ఎన్నికల అఫిడవిట్లో అలాంటి నోటీసుల వివరాలను వెల్లడించాల్సిన అవసరం లేదని వారు వాదించారు. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఇన్చార్జి హరీష్ చౌదరి మాట్లాడుతూ, రాజకీయ లబ్ధి కోసం బీజేపీ ఈ అంశాన్ని వివాదాస్పదంగా మార్చిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రభావితం చేయాలనే ఉద్దేశంతోనే అధికార పక్షం ఒత్తిడి తీసుకొచ్చిందని విమర్శించారు. మరోవైపు, ఎన్నికల నిబంధనల అమలులో భాగంగానే నిర్ణయం తీసుకున్నామని ఎన్నికల అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ తదుపరి న్యాయపరమైన చర్యలపై దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## విపక్ష ఐక్యతపై మమతా, సోనియా మంతనాలు

- న్యూఢిల్లీలో సోనియా గాంధీతో తృణమూల్ అధినేత్రి ప్రత్యేక భేటీ
- బీజేపీని ఎదుర్కొనేందుకు విపక్షాల మధ్య సమన్వయం అవసరమని అభిప్రాయం
- ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటానికి కార్యాచరణపై చర్చ



**న్యూఢిల్లీ:** దేశ రాజకీయాల్లో విపక్షాల ఐక్యతకు మరింత బలం చేకూర్చే దిశగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ కీలక భేటీ నిర్వహించారు. మంగళవారం ఢిల్లీలోని 10 జనపథ్లో జరిగిన ఈ సమావేశంలో జాతీయ రాజకీయాలు, విపక్షాల వ్యూహం, ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటం వంటి అంశాలపై చర్చించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల జరిగిన 'ఇండియా' కూటమి సమావేశం అనంతరం ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. బీజేపీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విపక్ష శక్తులను మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరంపై ఇరు నేతలు అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. విపక్ష కూటమిలో భాగస్వామ్య పక్షాల మధ్య పరస్పర అవగాహన, సమన్వయం మరింత బలోపేతం కావాలని మమతా బెనర్జీ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. గత విభేదాలను పక్కనబెట్టి ప్రజా ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె సూచించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ పార్టీ మరింత సమగ్రంగా వ్యవహరించాలని కూడా ఆమె అభిప్రాయపడినట్లు సమాచారం. ఈ సందర్భంగా నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో తలెత్తిన వివాదాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక సమస్యలు వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఉమ్మడిగా నిలదీయాలన్న అంశంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రజల సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుని దేశవ్యాప్తంగా సంయుక్త ఉద్యమాలకు రూపకల్పన చేయాలన్న దిశగా ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. రాబోయే రాజకీయ పరిణామాలు, పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో విపక్షాల వ్యూహంపై ఈ భేటీ ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### టీఎంసీ అగ్రనేత సవ్యసాచి దత్తా అరెస్ట్

**కోర్టుకు తీసుకెళ్తుండగా కోపంతో కోడిగుడ్లు, ఆవు పేడ విసిరిన స్థానికులు**

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అవినీతి, వసూళ్ల పర్వానికి వ్యతిరేకంగా సాగుతున్న పోలీసుల వేటలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) సీనియర్ నాయకుడు, బిధాన్నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌మేయర్ సవ్యసాచి దత్తాను మంగళవారం తెల్లవారుజామున ఉత్తర 24 పరగణాల జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక వ్యాపారిని బెదిరించి భారీగా డబ్బులు వసూలు చేశారనే తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు భద్రతా దళాలు ప్రకటించాయి. అనంతరం ఆయన్ను బిధాన్నగర్ సబ్ డివిజనల్ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం సవ్యసాచి దత్తాకు ఎనిమిది రోజుల పాటు పోలీస్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2018లో రూ.1 కోటికి పైగా లంచం డిమాండ్ చేశారనే వ్యాపారవేత్త ఫిర్యాదుతో టీఎంసీ నేత సవ్యసాచి దత్తాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆరోపణలను ఆయన తోసిపుచ్చినప్పటికీ, కోర్టు ప్రాంగణంలో స్థానికులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కోడిగుడ్లు, టమోటాలు విసిరారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన దత్తా, గతంలో బీజేపీలోకి వెళ్లి మళ్లీ టీఎంసీలోకి వచ్చినవారే.



మహారాష్ట్రలోని ముంబైలో మంగళవారం జరిగిన 'ఇండియాన్ ప్రీమియర్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026' ప్రకటన కార్యక్రమంలో చెస్ జర్నలిస్ట్ మనీషా మోహితే (ఎడమవైపు), అర్జున అవార్డు గ్రహీత గ్రాండ్‌మాస్టర్ ప్రవీణ్ తిప్సే (ఎడమవైపు నుంచి రెండో వ్యక్తి), '360 వన్ వెల్త్' బిజినెస్ కో-హెడ్ రాజేష్ నంబియార్, గ్రాండ్‌మాస్టర్ పి. ఇనియన్, చెస్ కోచ్‌తో పాటు 'ఇండియన్ చెస్ స్కూల్' (ఐసీఎస్) వ్యవస్థాపకుడు ప్రఫుల్ జవేరి

## సన్‌రైజర్స్‌కు కొత్త హెడ్ కోచ్?

**ముంబై:** ఐపీఎల్ 2027 సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలస్తోంది. వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్ కోసం కొత్త హెడ్ కోచ్‌ను నియమించాలనే ఆలోచనలో కావ్య మారన్ ఉందని జట్టు వర్గాల పేర్కొన్నాయి. ప్రస్తుత హెడ్ కోచ్ డానియల్ వెటోరి పనితీరు పట్ల సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం అసంతప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తదుపరి సీజన్ ప్రారంభానికి ముందే డానియల్ మెటోరిపై వేటు వేసి కొత్త హెడ్ కోచ్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటి అనుభవజ్ఞుడైన భారతీయ కోచ్‌తో చర్చల జరుపుతోందని, ఈ వ్యవహారంపై ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని జట్టుకు చెందిన ఓ అధికారి మీడియాకు తెలిపారు.

ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు బ్రియాన్ లారా స్థానంలో డానియల్ వెటోరి సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్‌గా బాధ్యతల చేపట్టాడు. అతని పర్యవేక్షణ, ప్యాట్ కమిన్స్ అద్భుతమైన సారథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ సీజన్ ఫైనల్ చేరింది. కానీ తుది పోరులో కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతిలో ఓడి టైటి ల్‌ను చేజార్చుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపర్చింది. ప్లే ఆఫ్స్ చేర కుండా ఆరో స్థానంలో నిలిచింది. తాజా సీజన్ లో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చిన సన్‌రైజ ర్స్ హైదరాబాద్.. ఎలిమినేటర్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# సెంచరీతో మెరిసిన రుతురాజ్ గైక్వాడ్



**దంబుల్లా:** శ్రీలంక వేదికగా జరుగుతున్న ట్రై నేషనల్ ఏ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ సెంచరీతో మెరిశాడు. ఐపీఎల్‌లో విధ్వంసం సృష్టించి నేషనల్ టీమ్‌లో సెలెక్ట్ అయిన వైభవ్ సూర్యవంశీ వలం 14 పరుగుల అవుట్ కాగా.. రుతురాజ్ గైక్వాడ్ 101 పరుగుల చేశాడు. ఫైన్ తిలక్ వర్మ 60 పరుగుల చేయడంతో భారత్ - ఏ జట్టు 50 ఓవర్లలో 277/6 పరుగుల చేసింది. శ్రీలంక - ఏ విజయం సాధించాలంటే 278 పరుగుల చేయాల్సి ఉంది. ట్రై నేషనల్ ఏ సిరీస్‌లో ఐపీఎల్ విధ్వంసకర బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ నిరాశ పరిచాడు. ఐపీఎల్‌లో తన బ్యాట్‌తో విధ్వంసం సష్టించిన ఈ 15 ఏళ్ల బుల్లి డైనమైట్ ఇంటర్నేషనల్‌లో తడబడ్డాడు. శ్రీలంక - ఏతో జరిగిన మ్యాచ్‌లో వడు బౌండరీల బాది 14 పరుగుల పెవిలియన్ బాట పట్టాడు. రుతురాజ్ గైక్వాడ్ మాత్రం తన క్లాస్ ఇన్నింగ్స్‌తో సెంచరీ బాదాడు. శ్రీలంకలోని దంబుల్లా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇండియా - ఏ ఫైన్ తిలక్ వర్మ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఐపీఎల్‌లో రాణించిన వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాన్ష్ ఆర్య, ఆయుష్ బదోని ఉన్న యువ జట్టుపై భారీ అంచనాలే ఉన్నాయి. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ - వైభవ్ సూర్యవంశీ ఓపెనర్లుగా వచ్చిన ఈ మ్యాచ్‌లో భారత్ ఆరంభంలోనే విట్ కోల్పోయింది. నాలగో ఓవర్‌లో ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ 12 బంతుల్లో 14 పరుగుల చేసి విట్ కోల్పోయాడు. ఆ వెంటనే 11 బంతుల్లో 2 పరుగుల మాత్రమే చేసిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ పెవిలియన్ బాట పట్టాడు. దాంతో భారత్ 16 పరుగుల ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ప్రియాన్ష్ ఆర్య - రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుళ్లారు. ఈ ఇద్దరూ వడో విట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 32 బంతుల్లో నాలగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 32 పరుగుల చేసిన ప్రియాన్ష్ రనౌట్ అయ్యాడు. దాంతో భారత్ 69 పరుగులకు వడు విట్లు కోల్పోయింది.

మిడిలార్డర్‌లో వచ్చిన ఫైన్ తిలక్ వర్మ - రుతురాజ్ గైక్వాడ్ మరో విట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ ఇద్దరూ నాలగో విట్‌కు ఏకంగా 150 పరుగుల భాగస్వామ్యం నెలకొ ల్పారు. ఈ క్రమంలోనే రుతురాజ్ గైక్వాడ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 114 బంతుల ఆడిన గైక్వాడ్ ఆరు ఫోర్లు, వడు సిక్సర్లతో 101 పరుగుల చేసి అవుటయ్యాడు. ఆ వెంటనే 97 బంతుల్లో 60 పరుగుల చేసి తిలక్ వర్మ డా విట్ కోల్పోయాడు. ఆఖర్లో ఆయుష్ బదోనీ 18 బంతుల్లో 24, సూర్యాన్ష్ షెడ్గే 14 బంతుల్లో 26 పరుగుల చేయడంతో భారత్ 50 ఓవర్లలో 6 విట్ల నష్టానికి 277 పరుగుల చేసింది. శ్రీలంక బౌలర్లలో మొహమ్మద్ షిరాజ్ రెండు విట్లు పడగొట్టగా, చమీకా కరుణ రత్నే ఒకటి, గరుక సంత ఒకటి, వాంజ సహాన్ ఒక విట్ తీసుకున్నారు.

## విలేకరిపై హర్మన్ ఆగ్రహం

- నేను తప్పుకోవాలని కోరుకుంటున్నారా అంటూ ఫైర్

**ముంబై:** జూన్ 12 నుంచి ఇంగ్లాండ్ వేదికగా మహిళల టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి ముందు జరిగిన ప్రెస్ మీట్‌లో భారత ఫైన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. “ఇది మీకు చివరి ప్రపంచకప్ అవుతుందా?” అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు.. “నేను తప్పుకోవాలని మీరు కోరుకుంటున్నారా?” అంటూ ఎదురు ప్రశ్న వేశారు. 2025 వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత్, ఈ టోర్నీలోనూ అంచనాలతో బరిలోకి దిగుతోందని, ఒత్తిడిని అధిగమించి రాణిస్తామని హర్మన్ ధీమా వ్యక్తం చేశారు. మరో నాలగు రోజుల్లో మహిళల టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. జూన్ 12 నుంచి ఇంగ్లాండ్ వేదికగా ఈ టోర్నీ జరగనుంది. ఇందుకోసం ఇప్పటి ఈ టోర్నీలో పాల్గొనే 12 జట్లూ అక్కడికి చేరుకుని.. సన్నాహకాల ప్రారంభించాయి. హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా సైతం ముమ్మర సాధన చేస్తోంది. అయితే టోర్నీ ప్రారంభానికి ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారత ఫైన్ హర్మన్ ప్రీత్ కౌర్.. ఓ దశలో ఆగ్రహానికి గురయ్యారు.



## మరోసారి వివాదాల్లో బెన్ స్టోక్స్?

**లండన్:** ఇంగ్లాండ్ టెస్ట్ ఫైన్ బెన్ స్టోక్స్ మరోసారి వివాదాల్లో చిక్కుకున్నాడు. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నిబంధనల ఉల్లంఘించి అర్ధరాత్రి నైట్‌క్లబ్‌కు వెళ్లాడు. అంతేకాకుండా నడిరోడుపై ఓ వ్యక్తితో గొడవపడ్డాడు. ఇది ఘర్షణకు దారి తీసింది. ఒకరినొకరు దాడి చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోల సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఇది ఈబీసీ దృష్టిలో పడింది. దీంతో అతడిపై బోర్డు చర్యల తీసుకునే అవకాశం ఉంది. న్యూజిలాండ్ జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్‌లో ఇరుజట్లు 3 టెస్టుల ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా రీసెంట్‌గా లార్డ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇంగ్లాండ్ విజయం సాధించింది. అయితే ఈ సిరీస్ నేపథ్యంలో ఆటగాళ్లు లేట్ నైట్ సమయాల్లో బయటకు వెళ్లడాన్ని నిషేధించింది. కానీ ఫైన్ స్టోక్స్‌తో సహా బౌలర్ గస్ అట్కిసన్ గత ఆదివారం నిబంధనల ఉల్లంఘించి లండన్‌లోని ఓ నైట్ క్లబ్‌కు వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున తిరిగి వస్తుండగా ఈ ఇద్దరు క్రిటర్లు సారాసెన్స్ అకాడమీకి చెందిన రగ్బీ ఆటగాడితో వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరగడంతో ఈ వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో క్రిటర్లతో ఉన్న ఇంగ్లాండ్ బోర్డు స్యెరిటీ టీమ్‌లోని ఒక సభ్యుడు గాయపడ్డాడు. అయితే స్టోక్స్ గానీ, అట్కిన్సన్ గానీ ఈ ఘర్షణలో గాయపడలేదని తెలిసింది. అయితే ఈ వివాదం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఇంగ్లాండ్ క్రిట్ బోర్డ్ ఈ ఘటనపై విచారణ ప్రారంభించింది. అయితే ఈ ఘటనలో స్టోక్స్ గానీ, అట్కిన్సన్ గానీ ఆ రగ్బీ ఆటగాడిపై దాడి చేయలేదని ఇంగ్లాండ్ క్రిట్ వర్గాల తెలిపాయి. రగ్బీ ఆటగాడే అట్కిసన్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించాడని, అయినప్పటికీ క్రిటర్లు ఎలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడలేదని బోర్డు వర్గాల తెలిపాయి. ఈ ఘటనలో స్టోక్స్, అట్కిసన్ తప్పులేదని బోర్డు నమ్ముతున్నా, జట్టు నిబంధనల ఉల్లఘించి బయటకు వెళ్లడాన్ని మాత్రం తీవ్రంగా పరిగణిస్తుంది. ఇక పోలీసుల జోక్యం లేకుండానే ఈ వివాదం పరిష్కారమైందని అంతర్జాతీయ మీడియాలో కథనాల వచ్చాయి. అయితే జట్టు నియమాలను ఉల్లంఘించడం పట్ల ఈసీబీ అసంతప్తిగా ఉంది. అయితే సిరీస్ మధ్యలో స్టోక్స్, అట్కిసన్ జట్టు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఒక నైట్‌క్లబ్‌కు వెళ్లడాన్ని బోర్డు సీరియస్?గా పరిగణిస్తుంది. ఈ ఘటనపై ఇప్పటి విచారణకు ఆదేశించింది. జూన్ 17న రెండో టెస్టు ప్రారంభం కానుంది. ఆలోపే దీనిపై పూర్తి నివేదికను సిద్ధం చేసే అవకాశం ఉంది. అయితే క్రిటర్ల క్రమశిక్షణా నియమ ఉల్లంఘనను ఈసీబీ తీవ్రంగా పరిగణిస్తే, స్టోక్స్ తన ఫైన్సీని కోల్పోయే ప్రమాదం ఉందని ఇంగ్లీష్ మీడియాలో కథనాల వెలవడ్డాయి. అలాగే గస్ అట్కిన్సన్‌పై డా చర్యల తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలస్తోంది.

## టీమిండియా నుంచి సిరాజ్ ఔట్




**ముంబై:** టీమ్‌ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ విషయంలో బీసీసీఐ అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో టీ20 జట్టుకు ఇటీవల సిరాజ్‌ను ఎంపిక చేసింది. అయితే తాజాగా ఆ సిరీస్‌ల నుంచి సిరాజ్‌ను తప్పించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా అతడికి విశ్రాంతి కల్పించింది. అలాగే ఈ సిరీస్‌ల్లో అతడి స్థానాన్ని ప్రసిద్ధ్ కష్ణతో భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. ఆ మేరకు అధికారికంగా ఓ ప్రకటన చేసింది. 'బీసీసీఐ వైద్య బందం, టీమ్ యాజమాన్యం మధ్య జరిగిన చర్చల అనంతరం 'వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్'లో భాగంగా సిరాజ్‌కు కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. సుదీర్ఘమైన అంతర్జాతీయ సీజన్‌కు ముందు అతను పూర్తిగా కోలకునేలా చూసేందుకు, ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నారు' అని బీసీసీఐ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. తాజాగా అఫ్గాన్‌తో ముగిసిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో సిరాజ్ ప్రదర్శన పేలవంగా ఉంది. ఈ టెస్టులో అతడు తొలి ఇన్నింగ్స్‌లో 9 ఓవర్లు బౌలింగ్ చేసినా విట్ దక్కలేదు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో నాలగు ఓవర్లు బౌలింగ్ చేసి 1 విట్ పడగొట్టాడు. కాగా, రీసెంట్‌గా జరిగిన టీజీ 20 క్రిట్ లీగ్ వేలంలో మహ్మద్ సిరాజ్ భారీ ధర దక్కించుకున్నాడు. అతడిని వేలంలో రూ.14 లక్షలకు వరంగల్ వారియర్స్ కొనుగోల చేసింది. ఈ వేలంలో అతడిది వడో అత్యధిక ధర కావడం విశేషం.

**ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లకు భారత జట్టు:**

శ్రేయాస్ అయ్యర్ (ఫైన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్ ఫైన్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కష్ణ



## ఏఐ విప్లవం ప్రారంభమైంది




**ప్రజానావ, హైదరాబాద్:** కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత నైపుణ్యాలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం సేల్స్‌ఫోర్స్ భారత్లో భారీ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2030 నాటికి దేశవ్యాప్తంగా 10 లక్షల మంది లెర్నర్స్కు ఏఐ సంబంధిత నైపుణ్యాల్లో శిక్షణ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సేల్స్ దక్షిణాసియా ప్రెసిడెంట్, సీఈఓ అరుంధతి భట్టాచార్య వెల్లడించారు.హైదరాబాద్లోని సేల్స్‌ఫోర్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దేశంలో ఏఐ రంగానికి అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ 'ఇండియాఏఐ' కార్యక్రమం, కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖతో కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.అలాగే ఏఐసీటీఈతో భాగస్వామ్యంగా వర్చువల్ ఇంటర్న్షిప్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా నగరాలు, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు చెంది న విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణ మైన ప్రాజెక్టులపై పనిచేసే అవకాశం కల్పించడం తో పాటు ఉద్యోగాలకు సిద్ధం చేయడమే లక్ష్యమన్నారు.

# లాభాల్లో ముగిసిన సూచీలు

### కాల్పుల విరమణతో మార్కెట్లకు దక్కిన ఊరట

- ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు తగ్గడంతో క్రూడాయిల్ ధరల పతనం
- బ్యాంకింగ్ షేర్ల కొనుగోళ్లతో సెన్సెక్స్ 394 పాయింట్ల జంప్
- 23,242 వద్ద నిఫ్టీ స్థిరీకరణ.. బ్యాంక్ నిఫ్టీకి భారీ ఊపు



**ముంబై:** గత ట్రేడింగ్ సెషన్లో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం బలంగా పుంజుకున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు సంబంధించిన పరిణామాలు అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు పంపడంతో పాటు క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం పెట్టుబడిదారుల సెంటిమెంట్ను బలోపేతం చేసింది. మరోవైపు డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ మెరుగుపడటం, బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్లు పెరగడం కూడా సూచీల ర్యాలీకి దోహదపడ్డాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే సెన్సెక్స్ దాదాపు 500 పాయింట్ల లాభంతో దూసుకెళ్లింది. అయితే మధ్యాహ్నం సమయంలో లాభాల్లో కొంత కోతపడటంతో సూచీ స్వల్ప నష్టాల్లోకి జారుకుంది. అయినప్పటికీ చివరి గంటలో కొనుగోళ్ల జోరు పెరగడంతో మార్కెట్ మళ్లీ పుంజుకుంది. ఫలితంగా సెన్సెక్స్ 394 పాయింట్లు ఎగబాకి 73,918 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా ఇదే ధోరణిని అనుసరించింది. రోజంతా హెచ్చుతగ్గుల మధ్య కదిలిన నిఫ్టీ చివరకు 119 పాయింట్లు లాభపడి 23,242 వద్ద స్థిరపడింది. రంగాల వారీగా చూస్తే బ్యాంకింగ్ షేర్లు మార్కెట్‌కు ప్రధాన బలంగా నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ ఏకంగా 1,130 పాయింట్లు ఎగిసి పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని నింపింది. అలాగే నిఫ్టీ మిడ్క్యాప్ సూచీ 809 పాయింట్లు పెరిగి మధ్య తరహా కంపెనీల షేర్లలోనూ కొనుగోళ్ల జోరు కొనసాగుతున్న సంకేతాలు ఇచ్చింది. వ్యక్తిగత షేర్లలో పీఐ ఇండస్ట్రీస్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోతీలాల్ ఓస్వాల్, ఆర్బీఎల్ బ్యాంక్ షేర్లు మంచి లాభాలను నమోదు చేశాయి. మరోవైపు ఓఎన్జీసీ, టైటాన్, ఎన్టీపీసీ, వొడాఫోన్ ఐడియా, ఇన్ఫోఎడ్జ్ షేర్లు అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ పరిణామాలు అనుకూలంగా మారడం, ముడి చమురు ధరలు తగ్గడం, బ్యాంకింగ్ రంగంలో బలమైన కొనుగోళ్లు కొనసాగడం వల్ల ఈక్విటీ మార్కెట్లు లాభాల బాట పట్టాయి.

# బన్నీ సినిమాలో విలన్ ఎవరూ?

**అల్లు అర్జున్ – లోకేష్ కనగరాజ్ ప్రాజెక్ట్‌పై పెరుగుతున్న ఆసక్తి.. ప్రతినాయకుడి ఎంపికపై చర్చ**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్లో, దర్శకుడు కేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం నిలిచిపోయిందన్న ప్రచారానికి ఇటీవలే చెక్ పడగా, దసరా తర్వాత షూటింగ్‌ను ప్రారంభించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రీ–ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతు న్నాయని తెలుస్తోంది. అయి తే ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర అంశం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.



సినిమాలో హీరో పాత్రకు ఎదురెళ్లే శక్తివంతమైన విలన్‌గా ఎవరిని ఎంపిక చేస్తారన్నదే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లోకేష్ కనగరాజ్ చిత్రాల్లో ప్రతినాయక పాత్రలకు ఎప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. గతంలో ఆయన తెరకెక్కించిన చిత్రాల్లో విజయ్ సేతుపతి, ఫహాద్ ఫాసిల్, సంజయ్‌దత్ వంటి నటులు విలన్ పాత్రల్లో మెప్పించారు. అలాగే సర్యా పోషించిన 'రోలెక్స్' పాత్రకు విశేష ఆదరణ లభించింది. హీరోతో సమానంగా కథను ముందుకు నడిపేలా ప్రతినాయక పాత్రలను రూపొందించడం లోకేష్ ప్రత్యేకతగా గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ సినిమాలో కూడా విలన్ పాత్రను అత్యంత కీలకంగా తీర్చిదిద్దే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే కేవలం స్టార్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఎంపికలు చేయడం కంటే, కథకు సరిపోయే నటుడిని తీసుకోవడమే కీలకమని విశ్లేషకులు అభిప్రా యపడుతున్నారు. ఇటీవల విడుదలైన కూలీ చిత్రంలో రజినీకాంత్‌తో పాటు పలువురు ప్రముఖ నటులు ఉన్నప్పటికీ, కథనం ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిందనే చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ – లోకేష్ ప్రాజెక్ట్‌లో కథ, పాత్రల రూపకల్పనపై మరింత శ్రద్ధ పెట్టనున్నట్లు సమాచారం. అయితే విలన్ పాత్రకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో బన్నీకి ఎదురెళ్లే ఆ పవర్‌ఫుల్ ప్రతినాయకుడు ఎవరనే ఆసక్తి అభిమానుల్లో మరింత పెరుగుతోంది.

# 'పెద్ది' వివాదాస్పద సన్నివేశాల తొలగింపు

**అపార్థాలకు దారితీసిన సన్నివేశాలను తీసేశాం: దర్శకుడు బుచ్చిబాబు**



బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న 'పెద్ది' చిత్రంలో వివాదానికి కారణమైన కొన్ని సన్నివేశాలను తొలగి ంచినట్లు దర్శకుడు బుచ్చిబాబు సనా వెల్లడిం చారు. సినిమా విడుదలైన తర్వాత సామాజిక మాధ్యమాల్లో వ్యక్తమైన విమర్శలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో బుచ్చి బాబు మాట్లాడు తూ, చిత్రంలోని జాన్వీకపూర్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ప్రేక్షకుల్లో అపార్థాలకు దారితీశాయని చెప్పారు. చాలా మంది ప్రేక్షకులు ఆ పాత్రను తప్పుగా అర్థం చేసుకోవడంతో పాటు, కథకు ఆమె పాత్ర అవసరం లేదని వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. "నా గత చిత్రం ఉప్పెనతో పోలిస్తే 'పెద్ది' కథను పూర్తిగా భిన్నంగా రూపొందించాను. కొండ ప్రాంతంలోని మారు మూల గ్రామంలో పెరిగిన వ్యక్తిగా పెద్ది పాత్రను తీర్చి దిద్దాం. ప్రారంభంలో అతడిలోని మొరటుతనాన్ని చూపించి, కథ చివర్లో అతడి వ్యక్తిత్వంలో మార్పు రావాలని భావించాం. ఆ మార్పుకు ప్రేమ కూడా ఒక కారణంగా నిలవాలనే ఉద్దేశంతో కథానాయిక పాత్రను రాశాను. అయితే, స్క్రీన్‌ప్లేలోని కొన్ని సన్నివే శాలు ప్రేక్షకులకు భిన్నమైన భావన కలిగిం చాయి. అందుకే విమర్శలను స్వీకరించి, ఆ సన్నివే శాలను గుర్తించి చిత్రం నుంచి తొలగించాం" అని బుచ్చిబాబు వివరించారు. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో నటించగా, జాన్వీ కపూర్ అచ్చియమ్మ పాత్రలో కనిపించారు. అయితే ఆమె పాత్రను గ్లామర్‌కే పరిమితం చేశారంటూ, పరిచయ సన్నివేశాల్లో ఆమెను చూపిన విధానంపై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమయ్యాయి.



# ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్‌లో రష్మిక?

ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎంఎస్ సుబ్బలక్ష్మి జీవిత కథ ఆధారంగా రూపొందనున్న బయోపిక్‌కు సంబంధించిన వార్తలు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లో ప్రధాన పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు వినిపించగా, మొదటగా సాయిపల్లవి, రుక్మిణి వసంత్ పేర్లు ప్రధానంగా చర్చకు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ కథను ప్రముఖ నటి రష్మిక మందన్నకు వినిపించినట్లు తెలుస్తోంది. చిత్ర బృందం రష్మికతో ఇప్పటికే కథా చర్చలు జరిపినట్లు, అలాగే ఎంఎస్ సుబ్బులక్ష్మి పాత్ర కోసం ప్రత్యేకంగా లుక్ టెస్ట్ కూడా నిర్వహించినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో ఆమె నటించనున్నారా లేదా అనే విషయంపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇక ప్రస్తుతం రష్మిక చేతిలో 'మైసా', 'రణబాలి', 'కాక్‌టెయిల్ 2' తదితర చిత్రాలు ఉన్నాయి. మరోవైపు ఎంఎస్ సుబ్బులక్ష్మి జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించే ఈ బయోపిక్‌పై ప్రేక్షకుల్లోనూ, సంగీతాభిమానుల్లోనూ భారీ ఆసక్తి నెలకొంది.



# బాలయ్య బర్త్‌డే ట్రీట్‌కు టైమ్ ఫిక్స్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ప్రత్యేక కానుక అందించేందుకు సిద్ధమైన NBK111 చిత్ర బృందం ఆ ట్రీట్ విడుదల సమయాన్ని అధికారికంగా ప్రకటించింది. జూన్ 10న బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్‌ను విడుదల చేయను న్నట్లు వెల్లడించింది. 'ఒక కొత్త శకానికి నాంది' అనే క్యాప్షన్‌తో బాలయ్య ఎంట్రీని పరిచయం చేస్తూ విడుదల చేయనున్న ఈ ప్రత్యేక ట్రీట్‌ను జూన్ 10న సాయంత్రం 5.40 గంటలకు రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రీ–లుక్ పోస్టర్ అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచింది. అలాగే 'నో మోర్ వింటేజ్.. ఓన్లీ న్యూ ఏజ్' అనే ట్యాగ్‌లైన్‌తో చిత్ర బృందం ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పుతోంది. ఈ పోస్టర్‌తో సినిమా కొత్త తరహా మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇచ్చినట్లు సినీ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ తమన్ సంగీతం అందిస్తుండగా, వృద్ధి సినిమాస్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్న నేపథ్యంలో, బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా విడుదల కానున్న ఈ ట్రీట్ ఎలాంటి సంచలనం సృష్టిస్తుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కష్టకాలంలో అండగా నిలిచిన నటి

సహజ నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న సాయి పల్లవి మరోసారి తన మంచి మనసుతో అభిమానుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈసారి ఆమె చేసిన సహాయాన్ని గుర్తుచేసుకుంటూ నటి అనుపమా పరమేశ్వరన్ సోషల్ మీడియాలో చేసిన భావోద్వేగ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తన జీవితంలో 2021 సంవత్సరం అత్యం త క్లిష్టమైన కాలంగా నిలిచిందని అనుపమ వెల్ల డించారు. ఆ సమయంలో తీవ్ర మానసిక ఒత్తిడి ని ఎదుర్కొంటున్నప్పుడు తన బాధను సాయి పల్లవితో పంచుకున్నట్లు తెలిపారు. ఆ సంద ర్భంలో సాయిపల్లవి ఎంతో ఆప్యాయంగా తన వద్ద ఉన్న వాటర్ కలర్స్‌ను బహుమతిగా ఇచ్చిందని, అదే తనలోని కొత్త ప్రతిభను వెలికితీయడానికి కారణమైందని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే నాకు రంగులంటే ఇష్టం. కానీ పెయింటింగ్ వేయడం రాదు. కష్టకాలం లో నేను ఎదుర్కొంటున్న పరిస్థితులను సాయి పల్లవితో పంచుకున్నప్పుడు, ఆమె నాకు వాటర్ కలర్స్ ఇచ్చింది. ఆ చిన్న ప్రోత్సాహమే నన్ను పెయింటింగ్ వైపు మళ్లించింది. నాలో ఇలాంటి ప్రతిభ ఉందని నాకు కూడా తెలియదు. నా జీవితంలోని కొత్త కోణాన్ని పరిచయం చేసినందుకు సాయిపల్లవికి ఎప్పటికీ కృతజ్ఞురాలిని" అని అనుపమ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అలాగే గత ఏడాది తాను వేసిన పెయింటింగ్స్‌ను తన తల్లిదండ్రులు రహస్యంగా సేకరించి, అందంగా ఫ్రేమ్ చేయించి తన స్టూడియో గోడలపై అలంకరించి సర్‌ప్రైజ్ ఇచ్చారని వెల్లడించారు. "నా జీవితంలోని ఒక చేదు జ్ఞాపకం నేడు అందమైన కళాత్మక జ్ఞాపకాల ప్రపంచంగా మారింది. అది ఎంతో ప్రత్యేకమైన అనుభూతి" అని ఆమె పేర్కొన్నారు. అనుపమ చేసిన ఈ పోస్ట్‌కు సోషల్ మీడియాలో విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సాయిపల్లవి అభిమానులు ఆమె మంచి మనసును ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. సహనటులకు అండగా నిలుస్తూ, వారి జీవితాల్లో సానుకూల మార్పుకు కారణమవుతున్న సాయిపల్లవి వ్యక్తిత్వంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, కెరీర్ పరంగా కూడా సాయిపల్లవి వరుస చిత్రాలతో బిజీగా కొనసాగుతుండగా, ఆమె వ్యక్తిత్వం, సరళత కారణంగా అభిమానుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.





# బేబీ డూ డై డూ టీజర్ విడుదల

**దేశీ హిట్ ఉమెన్‌గా హ్యూమా ఖురేషీ.. సస్పెన్స్ థ్రిల్లర్‌పై పెరిగిన ఆసక్తి**

బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ ప్రధాన పాత్రలో నటిస్తున్న మిస్టరీ థ్రిల్లర్ చిత్రం 'బేబీ డూ డై డూ' టీజర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. సస్పెన్స్, థ్రిల్, డార్క్ హ్యూమర్ అంశాల సమ్మేళనంగా రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రానికి నచికెన్‌ట్ సమంత్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో హ్యూమా ఖురేషీ 'బేబీ కర్‌మార్కర్' అనే ఆసక్తికరమైన పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. భారతీయ సినీ తెరపై తొలి 'దేశీ హిట్ ఉమెన్'గా ఆమె పాత్రను తీర్చిదిద్దినట్లు టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. టీజర్‌లో మిస్టరీ, ఉత్కంఠభరిత సన్నివేశాలతో పాటు డార్క్ హ్యూమర్‌కు కూడా ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. కథ, పాత్రల రూపకల్ప న, విజువల్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ప్రేక్షకులను ఒక కొత్త ప్రపం చంలోకి తీసుకెళ్లేలా ఈ చిత్రాన్ని రూపొం దించినట్లు మేకర్స్ వెల్లడించారు. కాగా, ఈ చిత్రాన్ని నటుడు సాక్విబ్ సలీం నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తుండగా, 'బేబీ డూ డై డూ' చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మిస్టరీ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. **RNI NO: TELTEL/2023/87657**